


www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 7 జూలై 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 101 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

హైడ్రా కూల్చివేతపై హైకోర్టు ఆగ్రహం..



# నిండుకుండలా శ్రీశైలం

**1.86 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో.. రేపు తెరుచుకోనున్న ప్రాజెక్టు గేట్లు**

**బంగాళాఖాతంలో అల్పపీడనం.. నేడు భారీ, రేపు అతిభారీ వర్షాలు**



పోలవరం : ఎగువన ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాల నుంచి వరద పోటెత్తుతుండటంతో జూరాల ప్రాజెక్టు నిండు కుండలా కనిపిస్తుండగా.. శ్రీశైలం రిజర్వాయర్ కళకళలాడుతోంది. ఎగువన నారాయణపూర్ నుంచి జూరాలకు 99,933 క్యూసెక్కుల వరద విడుదలవుతోంది. ప్రస్తుతం ప్రాజెక్టు నీటిమట్టం 317.440 మీటర్లు కాగా, 7.535 టీఎంసీలు ఉన్నాయి. జూరాలకు ఆదివారం 1.13 లక్షల క్యూసెక్కుల నీటి ఇన్‌ఫ్లో నమోదు కాగా, డ్యామ్ 12 గేట్లను ఒక మీటరు మేర ఎత్తి 79,920 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జల విద్యుత్ కేంద్రాలకు 29,296 క్యూసెక్కులు, వివిధ కాలువలు, లిఫ్ట్ కెనాల్‌లకు 3,455 క్యూసెక్కులతోపాటు దిగువకు 1,11,804 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. జూరాల జల విద్యుత్ కేంద్రాల్లోని 11 యూనిట్లలో 204.728 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. ప్రస్తుతం శ్రీశైలం రిజర్వాయర్‌లో 172.66 టీఎంసీల నీరు ఉంది. ఎగువ ప్రాంతాల నుంచి ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వస్తుండటంతో మంగళవారం సాయంత్రం శ్రీశైలం ప్రాజెక్టు గేట్లను ఎత్తడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీశెలం ప్రాజెక్టుకు 1,86,212 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. మరోవైపు,పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా రాయలసీమ కాలువలకు 10 వేల క్యూసెక్కులు, ప్రాజెక్టు పరిధిలోని జంట విద్యుత్ కేంద్రాల్లో జల విద్యుత్ తయారీకి 67,740 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు వదులుతున్నారు. మరోవైపు, ఎగువ నుంచి తుంగభద్ర ప్రాజెక్టుకు 52,308 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతుండగా, జలాశయంలో నీటి నిల్వ 77.34 టీఎంసీలకు చేరింది.

## పేదల ఇంటి కలకు బాసటగా

# ఇందిరమ్మ ఇళ్లు

**లబ్ధిదారులకు పత్రాలు అందజేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



ఖమ్మం : తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గృహ హక్కును హామీగా ఇచ్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. ఖమ్మం జిల్లా మధిరలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అర్హులైన లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. దశాబ్దాలుగా గృహావసరానికి ఎదురుచూసిన పేదల కలలకూ ఈ రోజు ఆరంభమైందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గత పాలకులు పేదల అభ్యున్నతిని పదే పదే వాయిదా వేసినప్పటికీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వారి బలహీనతలను గుర్తించి న్యాయం చేయడానికి ముందుకు వచ్చిందన్నారు. పేదలకు ఇంటి ఆశ ఎక్కువ కాదని భావించిన గత పాలకుల వైఖరికి విరుద్ధంగా, తమ ప్రభుత్వం నిజమైన మార్పును తీసుకొచ్చిందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం మొదటి ఏడాదిలోనే రూ.22,500 కోట్లు వెచ్చించడం దేశవ్యాప్తంగా ఒక మైలురాయిగా నిలుస్తుందని భట్టి వివరించారు. మొదటి దశలో నాలుగు లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, ఇందులో మధిర నియోజకవర్గం పెద్ద స్థాయిలో

## ప్రతి అడుగు పచ్చదనం నినాదంతో

# ముందుకు పోవాలి

సిఎండి బలరామ్

హైదరాబాద్ :రాష్ట్ర ప్రభుత్వ వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రామగుండం -1 ఏరియాలో సింగరేణి సిఎండి ఎన్. బలరామ్ పార చేత పట్టుకొని స్వయంగా 500 మొక్కలు నాటి అందరికీ స్ఫూర్తిగా నిలిచారు. తెలంగాణ ట్రీ మ్యాన్ గా పేరు తెచ్చుకున్న ఎన్.బలరామ్ 2019 నుండి ఇప్పటి వరకు ఆయన సింగరేణి వ్యాప్తంగా 52 ప్రదేశాలలోస్వయంగా 19,570 మొక్కలను నాటగా అవి నేడు వనాలుగా పెరుగుతున్నాయి.ఆదివారం నాటి కార్యక్రమంలో ఆయనతోపాటు ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ లలిత్ కుమార్ ఇంకా ఇతర అధికారులు, కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు కూడా పాల్గొని మరో 500 మొక్కలను నాటారు.ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని , ప్రతి అడుగు పచ్చదనం చేసేలా ప్రతి ఒక్కరూ తమకు గల ఖాళీ ప్రదేశాల్లో కనీసం మూడు మొక్కలను నాటాలని ,వాటిని పెంచాలని కోరారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే

# పేదలకు భరోసా

**– మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి**
**రేషన్ భద్రత! కొత్త కార్డులకు మోక్షం**
**కార్డుల్లో కుటుంబ సభ్యుల చేరికలు**
**కొత్తగా 4.76 లక్షల దరఖాస్తులకు ఆమోదం**
**రాష్ట్ర వ్యాప్తంగా 11.30 లక్షల మందికి ప్రయోజనం**
**ఈనెల 14న తుంగతుర్తిలో భారీ బహిరంగ సభ**
**ముఖ్యమంత్రి రేవంత్ చేతుల మీదుగా కార్డుల పంపిణీ**
**రేషన్ కార్డు పత్రాలను అందజేయనున్న సీఎం**
**నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలతో కార్యక్రమం**



హైదరాబాద్ :
పేదలకు ఆహార భద్రత కల్పించడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తోంది. తాజాగా 4.76 లక్షల దరఖాస్తులకు ఆమోదం తెలిపింది. ఈనెల 14న సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలో నిర్వహించే సభలో సీఎం రేవంత్ రెడ్డి కొత్త రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభిస్తారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా 11.30 లక్షల మంది పేదలకు ప్రయోజనం కలగనుంది. రేషన్‌కార్డుల మంజూరుతో నిరుపేదలకు భారీగా లబ్ధి చేకూరుతున్న నేపథ్యంలో ఈ విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు సర్కారు సిద్ధమవుతోంది. ఈనెల 14వ తేదీన జరగనున్న సభలో కొత్త రేషన్‌కార్డుల పంపిణీని సీఎం ప్రారంభిస్తారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు రేషన్‌కార్డు పత్రాలను అందిస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

కొత్త సభ్యుల చేరికలు..

నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేల కొత్త రేషన్ కార్డులను అందిస్తామని

## ప్రాణాలు తీస్తున్న

# పరిశ్రమల కక్కుర్తి

**రాష్ట్రంలో ఐదేళ్లలో 700కు పైగా ప్రమాదాలు..**
**ఔషధ, రసాయన పరిశ్రమల్లోనే అధికం**
**యాజమాన్యాల నిర్లక్ష్య వైఖరే కారణం**



# 5 ఏళ్ల చిన్నారి దారుణ హత్య

**పోలీసుల విచారణలో విస్తుపోయే వాస్తవాలు**

కోరుట్ల : కోరుట్ల పట్టణం ఆదర్శనగర్‌లో జరిగిన 5 ఏళ్ల చిన్నారి హత్య కేసులో దారుణం వెలుగుచూసింది. సమీప బంధువులే చిన్నారిని హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. శనివారం సాయంత్రం సమయంలో హితీక్ష అనే ఐదేళ్ల చిన్నారి అదృశ్యమవగా..పాప తల్లీ నవీన పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఇంటిపక్కనే



# హైడ్రా కూల్చివేతపై హైకోర్టు ఆగ్రహం..

## ఏకపక్షంగా నిర్ణయించవద్దు తగిన ప్రక్రియ లేకుండా కూల్చివేతలు అన్యాయమని ధర్మాసనం.

హైదరాబాద్‌లోని సున్నం చెరువులో ఇళ్ల కూల్చివేతలపై తెలంగాణ హైకోర్టు మరోసారి హైడ్రాపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. చట్టబద్ధమైన ప్రక్రియను పాటించకుండా అక్రమ నిర్మాణాల పేరుతో ఇళ్ల కూల్చివేతను ధర్మాసనం తీవ్రంగా ఖండించింది.

నిర్మాణాలు అక్రమమైనా, నిబంధనల ప్రకారం తొలగించాల్సిందేనని కోర్టు స్పష్టం చేసింది. నీళ్లు వస్తున్నాయని కూల్చివేస్తూ పోతే.. హైదరాబాద్‌లోని చాలా నిర్మాణాలు పూర్తిగా నేలమట్టమవుతాయని పేర్కొంది. %ఖీూ% ని ఏకపక్షంగా నిర్ణయించకూడదని కూడా సూచించింది.

నోటీసుల్లేకుండానే ఇళ్లను కూల్చివేతలు

సున్నం చెరువు సమీపంలోని ఇళ్ల కూల్చివేత బాధితులు హైకోర్టును ఆశ్రయించారు. అక్రమ నిర్మాణాల తొలగింపు పేరుతో హైడ్రా తమ ఇళ్లను కూల్చివేసిందని, ఎటువంటి నోటీసు ఇవ్వకుండా, అధికారిక సర్వే లేకుండానే కూల్చివేసిందని వారు ఆరోపించారు. ఇళ్లు అకస్మాత్తుగా కూల్చివేయడంతో తాము నిరాశ్రయులయ్యామని వాపోయారు.

పిటిషనర్లు సమర్పించిన పత్రాలను పరిశీలించిన హైకోర్టు, అవన్నీ చెల్లుబాటు అయ్యేవని వ్యాఖ్యానించింది. ఇంటిని కూల్చివేయడానికి ఒక స్పష్టమైన ప్రక్రియ ఉంటుందని కోర్టు గుర్తు చేసింది. అధికారులు ఆ ప్రక్రియను ఖచ్చితంగా పాటించాలని ధర్మాసనం స్పష్టం చేసింది.

తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఇకపై కూల్చివేతలు చేపట్టవద్దని కోర్టు హైడ్రాను ఆదేశించింది. అదనంగా, సున్నం చెరువు చుట్టుపక్కల ప్రాంతాలలో చెరువు పునరుద్ధరణ పనులకు అనుమతి కోసం అధికారికంగా దరఖాస్తు చేసుకోవాలని కోర్టు హైడ్రాను ఆదేశించింది. హైడ్రా నిబంధనలను పాటిస్తున్నదా లేదా అని పర్యవేక్షించడానికి కోర్టు తదుపరి విచారణను 17కు వాయిదా వేశారు.

# ప్రతి అడుగు పచ్చదనం నినాదంతో ముందుకు పోవాలి

భావితరాలకు మన వారసులకు మనం ఆస్తులు ఇవ్వాల్సిన అవసరం లేదని మొక్కలను పెంచి వారికి అందిస్తే అదే గొప్ప ఆస్తి అని ఆయన పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఇప్పటికే 14 వేల హెక్టార్లలో ఏడు కోట్లకు పైగా మొక్కలను నాటిందని, అవి నేడు పెద్ద వనాలుగా పెరుగుతున్నాయి అన్నారు.

కాబట్టి సింగరేణి ప్రాంతాలు ఇతర ప్రాంతాల కన్నా తక్కువ ఉష్ణోగ్రతలు కలిగి ఉంటున్నాయని, ఇది కేవలం మొక్కలు నాటడం వలన మాత్రమే సాధ్యపడిందన్నారు. కొత్త గనులు ప్రారంభిస్తున్నప్పుడు, రోడ్ల విస్తరణ సందర్భంగా అక్కడ ఉన్న వృక్షాలను తొలగించాల్సి వచ్చినప్పుడు వాటిని నరికి వేయకుండా వాటిని ట్రాన్స్ లోకేషన్ పద్ధతిలో వేరేచోటికి తీసుకెళ్లి తిరిగి నాటడం జరిగిందని పేర్కొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు వ్యక్తిగతంగా ప్రథమ ప్రాధాన్యతనిస్తూ మొక్కలు నాటుతూ వస్తున్నానని, తాను నాటిన మొక్కలు 40 మినీ వనాలుగా పెరగడం ఎంతోసంతోషంగా ఉందన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ ఈ ఏడాది 45 లక్షల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకుందని ,ఇప్పటికే సుమారు ఐదు లక్షల మొక్కలు నాటడం జరిగిందన్నారు. అన్ని ఏరియాల్లో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ఉధృతంగా చేపట్టాలని ఆయన కోరారు.

ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ మాట్లాడుతూ ఒక సంస్థకు ఉన్నతాధికారిగా చైర్మన్ గా ఉన్న శ్రీ ఎన్. బలరామ్ స్వయంగా మొక్కలు నాటుతూ అందరికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని, ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు .

ఈ కార్యక్రమంలో సిఎంఓఎఐ అధ్యక్షులు బి. మల్లేష్, ఏఐటియుసి, డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, సేవా అధ్యక్షురాలు శ్రీమతి అనిత లలిత్ కుమార్ , ఏరియా ఉన్నతాధికారులు ఎజంట్స్ మేనేజర్లు, మరియు కార్మికులు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రాణాలు తీస్తున్న పరిశ్రమల కక్కుర్తి

హైదరాబాద్ : సిగాచీ పరిశ్రమలో పేలుడు నేపథ్యంలో ఔషధ, రసాయన, ఇతర పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో ఎక్కువగా ప్రచారం జరుగుతోందిగానీ.. తరచూ అనేక చోట్ల ప్రమాదాలు జరుగుతున్నా.. వాటి గురించి బయటకు రావట్లేదని నిపుణులు అంటున్నారు. అందుబాటులో ఉన్న గణాంకాల ప్రకారమే.. తెలంగాణలో ఐదేళ్లలో పలు పరిశ్రమల్లో 700కు పైగా ప్రమాదాలు జరిగినట్టు తెలుస్తోంది. వాటిలో 500కు పైగా ఔషధ, రసాయన పరిశ్రమల్లో జరిగినవే! అయినప్పటికీ.. కారణాలను అంచనావేసి, గుర్తించడంలో అధికారుల వైఫల్యం ఎంతో ఉందని నిపుణులు అంటున్నారు. ప్రమాదం జరిగినప్పుడు కార్మికుల నిర్లక్ష్యమే కారణమంటూ యాజమాన్యాలు ఆరోపిస్తున్నాయని.. కానీ, తగిన అర్హతలు లేనివారిని తక్కువ జీతానికి నియమించుకోవడం, భద్రతా చర్యలకు సంబంధించి వారికి పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వకుండానే పనులు చేయించడం, నిర్ణీత విధానాల ప్రకారం పనిచేయడానికి వీలుగా వారికి అవసరమైన పరికరాలను అందించకపోవడమే ప్రమాదాలకు కారణమని మానవ హక్కుల వేదిక ప్రతినిధి సంజీవ్ చెబుతున్నారు. నిబంధనలన్నీ పక్కాగా అమలు చేస్తే ప్రమాదాలు జరిగే అవకాశం తక్కువని స్పష్టం చేస్తున్నారు. రాష్ట్రంలో అత్యంత ప్రమాదకర పరిశ్రమలు ఎన్ని ఉన్నాయి. వాటిల్లో ఎలాంటి యంత్రాలు వినియోగిస్తున్నారు. వాటి పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారా? ప్రమాణాలను పాటిస్తున్నారా అనే విషయాలను మాత్రం ప్రభుత్వాలు, అధికారులు పట్టించుకోవట్లేదని.. సీనియర్ సైంటిస్టు కలపాల బాబూరావు ఆవేదన వెలిబుచ్చారు. విదేశాల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటారని, మన దగ్గర మాత్రం యజమానులపై ఈగ కూడా వాలనివ్వకుండా తప్పంతా కార్మికులదే అన్నచందంగా కొందరు అధికారులు నివేదికలు ఇవ్వడం దుర్మార్గమని బాబూరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశ్రమల్లో ప్రమాదాలను నివారించేందుకు చట్టాలున్నా.. వాటి అమలు తీరు సరిగ్గా లేదని ఆవేదన వెలిబుచ్చారు. అలా కాకుండా.. ప్రతి కేసులోనూ నిపుణులతో నిజనిర్ధారణ చేయించాలని, నిష్పక్షపాతంగా విచారణ జరిపి యాజమాన్యాల తప్పిదాలు ఉంటే వారికి తగిన శిక్ష విధించాలి అని సూచించారు.

యజమానులే దోషులు

రసాయన, ఔషధ పరిశ్రమలలో ప్రమాదాలు తలెత్తిన ప్రతి సందర్భంలోనూ కార్మికుల చర్యలే అందుకు కారణమని ఫ్యాక్టరీస్ శాఖ, కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు నివేదికలు రాయడం వల్ల యజమానులు తప్పించుకుంటున్నారు. నిజానికి అసలు దోషులు వారే. కనీస భద్రత చర్యలు తీసుకోకపోవడం, సమర్థులైన భద్రతాధికారులను నియమించకపోవడం, కనీస భద్రతా పరికరాలు అందుబాటులో ఉంచకపోవడం వంటి కారణాల వల్లే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. పాశమైలారం ఘటన నేపథ్యంలో అయినా ఈ లోపాలపై దృష్టి సారించాలి.

## గోదావరిఖని లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వర్యులు వివేక్ వెంకటస్వామి కి ఘన స్వాగతం పలికిన ఏఐటియుసి నాయకులు.



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి నూతనంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారిగా గోదావరిఖని కి వస్తున్న సందర్భంగా ఆదివారం రోజున సింగరేణి గుర్తింపు సంఘం ఐన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి వివేక్ వెంకటస్వామి కి ఘన స్వాగతం పలికింది. గోదావరిఖని మున్సిపల్ జంక్షన్ నుంచి మార్కేండయ కాలనీ లోని ఆర్ కె గార్డెన్ వరకు జరిగిన ర్యాలీలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య వివేక్ వెంకటస్వామి వెంట ఉంటూ ర్యాలీ లో పాల్గొనడం జరిగింది, అనంతరం ఆర్ కె గార్డెన్ లో జరిగిన అభినందన సభలో ఏఐటియుసి పక్షాన వివేక్ వెంకటస్వామి ని నాయకులు ఘనంగా సన్మానించారు. సింగరేణి కి సంబంధించిన దీర్ఘకాలిక సమస్యల పై రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి కి సీతారామయ్య వివరించారు. ముఖ్యంగా మారుపేర్లు, స్వంత ఇంటి పథకం అమలు తదితర అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు మడ్డి ఎల్లా గౌడ్, వై. వి.రావు, సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు తో పాటు ఏఐటియుసి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గర్షకుర్తి లో అఖండ భజన కార్యక్రమంలో పాల్గొన్న చొప్పదండి భజన కమిటీ సభ్యులు

చొప్పదండి /కరీంనగర్,జులై 06 (అక్షరం న్యూస్)

ఆదివారం రోజున గంగాధర మండలం ఘర్షకుర్తి గ్రామం నందు స్వయంభుగా వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు తొలి ఏకాదశి పురస్కరించుకొని వెంకటేశ్వర స్వామి కమిటీ ఆధ్వర్యంలో 24 గంటల అఖండ భజన కార్యక్రమాన్ని నిర్వహించినారు.

ఈ కార్యక్రమమునకు చొప్పదండి శ్రీ జ్ఞాన సరస్వతి భజన మండలిని, శ్రీ హనుమాన్ భజన మండలిని ప్రత్యేకంగా ఆహ్వానించారు.

రెండు భజన మండలిలు చొప్పదండి నుండి వెళ్లి అక్కడి భక్తులందరినీ అలరింప చేసి ఆనందోత్సవముగా అలరింప చేశారు కావున దర్శకుర్తి వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ వారు అందరిని అభినందించి ఘనంగా సన్మానించారు.

జ్ఞాన సరస్వతి భజన మండలి సభ్యులు దండే రమాదేవి,గుర్రం జయప్రద, గుర్రం విజయ,గుర్రం అరుణ,భీమనాతిని విజయ,పెంచగల రమాదేవి, మంద విజయ, ఉషిక జననీ దేవి, పాత రమాదేవి, సూర రాజమణి, పెద్ది శారద,చెట్టిపెల్లి సరళ,కట్ల మల్లీశ్వరి, హనుమాన్ భజన మండలి భక్తులు ఉత్తమ గాయకుడు చీకట్ల లచ్చయ్య,జాతీయ స్థాయి అవార్డు గ్రహీత గాజుల రాజు,సింగర్ గడ్డం రమేష్,దండే రవీందర్, అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం నుండి గురుదాసు మిట్టపల్లి శంకరయ్య హరి పాఠం తెలుగు అనువాద కర్త సామాజిక పాటల రచయిత వారు ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చారు. ఇందులో పాల్గొన్న 50 భజన మండలిలలో చొప్పదండి జ్ఞాన సరస్వతి భజన మండలి మహిళలు ఉండడం ప్రత్యేక విశేషం



# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు...

## పట్టాలు పంపిణి చేసిన మంత్రి పొంగులేటి, ఎంపి ఆర్ఆర్ఆర్, ఎమ్మెల్యే కూనంనేని..

**పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగా సీతారాములు.**



భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం / జులై 6/ అక్షరం న్యూస్ –: అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తగూడెం క్లబ్ లో సుజాతనగర్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పట్టాలను ఎంపి రామ సహాయం రఘు రాంరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జీవి పాటిల్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగా సీతారాములు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా లతో కలిసి పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నియోజకవర్గంలోని 4,500 మంది అర్హులైన నిరుపేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక జరుగుతుందని రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం ఉండబోదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సిపిఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇంటి కలకు బాసటగా

# ఇందిరమ్మ ఇళ్లు

లబ్ధి పొందుతుందని తెలిపారు. ఇది ప్రజల జీవితాల్లో గౌరవభరితమైన మార్పును తీసుకువస్తుందన్నారు. భట్టి విక్రమార్క తమ ప్రభుత్వ సంక్షేమ శ్రేణి గురించి మాట్లాడుతూ, రేషన్ బియ్యం, రూ.500 గ్యాస్ సబ్సిడీ, ఉచిత విద్యుత్, పెన్షన్లు, ఉపాధి హామీ, ఆరోగ్యశ్రీ, రైతు రుణమాఫీ, మహిళల కోసం వడ్డీ లేని రుణాలు వంటి పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నామని చెప్పారు. రాష్ట్రంలోని కోటి పది లక్షల కుటుంబాల్లో ఇప్పటికే 93 లక్షల కుటుంబాలకు ఈ పథకాలు అందిస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని ప్రశంసిస్తూ, ఆయన నడిపే ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకే ప్రతిరూపంగా మారిందని భట్టి అన్నారు. “ప్రజల అవసరాలే మా విధానాలుగా మారుతున్నాయి. ఒక మనసున్న ప్రభుత్వం ఎలా ఉండాలో మేము స్పష్టంగా చాటి చూపిస్తున్నాం” అని ఆయన చెప్పారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే

# పేదలకు భరోసా

మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. కొత్త రేషన్‌కార్డుల మంజూరుతోపాటు ఇప్పటికే ఉన్న కార్డుల్లో కొత్త సభ్యులనూ చేర్చారు. అటు కొత్త కార్డులు, ఇటు పాత కార్డుల్లో చేరికలతో పేద కుటుంబాల సభ్యులు పెద్ద సంఖ్యలో రేషన్ పథకంలో లబ్ధిదారులయ్యారు.

డైనమిక్ కీ రిజిస్టర్‌లోకి ..

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తుంగతుర్తి సభ కంటే ముందే డైనమిక్ కీ రిజిస్టర్–డీకెఆర్?లో కొత్త లబ్ధిదారుల పేర్లు నమోదు చేయనున్నారు. డీకేఆర్?లో నమోదు అయినవారికే రేషన్ లబ్ధి చేకూరుతుంది. ప్రభుత్వ క్యూఆర్? కోడ్?తో స్మార్ట్? రేషన్? కార్డుల్ని జారీ చేయాలని నిర్ణయించగా.. టెండర్ల ప్రక్రియలో ఓ సంస్థ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ప్రస్తుతానికి పేపర్? రూపంలోనే ఈ రేషన్? కార్డు ఇవ్వనున్నారు. ఈ నిర్ణయంతో ఆరు నెలల్లో 41 లక్షల మందికి రేషన్ ప్రయోజనం కలిగింది. రాష్ట్ర ప్రభుత్వం 2025 నుంచి కొత్త రేషన్‌కార్డులను మంజూరు చేస్తోంది. మే 23వ తేదీ వరకు మంజూరు చేసినవి తాజాగా ఆమోదం తెలిపినవి కలిపి ఆరు నెలల్లో మొత్తం 41,11,357 లక్షల మందికి ప్రయోజనం కలగనుంది.

# నిండుకుండలా శ్రీశైలం

ఆల్మట్టి నుంచి లక్ష క్యూసెక్కుల ఔట్ ఫ్లోఎగువన కర్ణాటకలోని ఆల్మట్టి ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 91.08 టీఎంసీలు కాగా, రిజర్వాయర్‌కు 1,02,140 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. దిగువకు 1,06,070 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. నారాయణపూర్ జలాశయంలో 30.85 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, ప్రాజెక్టుకు 99,933 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా నమోదయ్యింది.

అల్పపీడనంతో గోదావరి పరీవాహకంలో కుంభవృష్టి

మరోవైపు, పశ్చిమ బెంగాల్ పరిసరాల్లో బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్ప పీడనం ప్రభావంతో ఆదివారం ఒడిశా, ఛత్తీసగఢ్ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిశాయి. సోమవారం ఛత్తీసగఢ్‌లో గోదావరి నదీ పరీవాహక ప్రాంతంలో పలు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలతోపాటు కొన్ని చోట్ల కుంభవృష్టి కురిసే అవకాశాలున్నాయని ఇస్రో వాతావరణ విభాగం తెలిపింది. దీంతో వచ్చే రెండు, మూడు రోజుల్లో గోదావరికి వరద పోటెత్తనుండగా, దాని ఉప నదులు వైన్ గంగా, ప్రాణహిత నది పరీవాహక ప్రాంతాల్లో వరద ఉధృతి పెరుగనున్నది.

# 5 ఏళ్ల చిన్నారి దారుణ హత్య

బాత్రూమ్‌లో విగతజీవిగా పాప మృతదేహం లభ్యమైంది. గుర్తు తెలియని వ్యక్తులు గొంతుకోసి హత్య చేశారు. పలు కోణాల్లో విచారణ చేపట్టిన పోలీసులు..పలువురిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ విభేదాలతో పాప సొంత పిన్ని మమతనే హత్య చేసినట్టు ప్రాథమిక సమాచారం. ఈ కేసు గురించి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ స్వయంగా రంగంలోకి దిగారు. హితీక్ష కుటుంబసభ్యుల్లో కొందరిని ప్రశ్నించిన పోలీసులు.. ?కుటుంబ కలహాలే హత్యకు దారితీసినట్లుగా అనుమానిస్తున్నారు. సిసీ టీవీ, సెల్‌ఫోన్ లోకేషన్ వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. శనివారం సాయంత్రం 5 గంటలకు స్కూల్ నుంచి వచ్చిన చిన్నారి చుట్టుపక్కల పిల్లలతో కలిసి బయటకు వెళ్లింది. కొంత సేపటి తరువాత ఇంటికి వచ్చి నానమ్మతో కాలం గడిపినట్లు సమాచారం. ఆ తరువాత సాయంత్రం 7.30 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్తున్నట్లు సీసీ కెమెరాలో రికార్డయింది. ఆ తరువాత కనిపించకుండా పోయింది. సుమారు గంటన్నర పాటు వెతికిన తల్లిదండ్రులు రాము%–%నవీనలు తమ కూతురు కనిపించడం లేదని 8.30 గంటల సమయంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత పోలీసులు చుట్టుపక్కల ఇళ్లలో బాలిక కోసం వెతుకుతున్న క్రమంలో సమీపంలోని ఓ ఇంట్లోని బాత్‌రూంలో బాలిక మెడకోసి చంపినట్లుగా గుర్తించారు. బాత్‌రూం మొత్తం బాలిక రక్తంతో నిండిఉండగా మృతదేహాన్ని అక్కడి నుంచి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# సమాజ శ్రేయస్సు కోసం సందేశాత్మక లఘు చిత్రాలను నిర్మించాలి

**- గోదావరిఖని ఏసిపి రమేష్**

**- ఖనిలో 'రక్షణ' లఘు చిత్రం షూటింగ్ ప్రారంభం**






**జ్యోతి నగర్ ఎన్టిపిసి జులై 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

యువకులందరూ సమాజ శ్రేయస్సు కోసం ముందుకు వచ్చి సందేశాత్మక లఘు చిత్రాలను నిర్మించాలని గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ అన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో తెలంగాణ లైఫ్ సినిమా ఛానల్ ఆధ్వర్యంలో రాపల్లి కుమార్ పటేల్ రచన దర్శకత్వం, నిర్మాణంలో 'రక్షణ'అనే లఘు చిత్రాన్ని ఆదివారం గోదావరిఖని ఏసిపి రమేష్ చేతుల మీదుగా ఆదివారం క్లాప్ కొట్టి షూటింగ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో మంచి మార్పు తీసుకోని వచ్చే విధంగా షార్ట్ ఫిల్మ్ లను నిర్మించాలన్నారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్నటువంటి 'విప్లవం', 'రౌడీయిజం' 'చదువు' ఈ మూడింటిని దృష్టిలో పెట్టుకొని సమాజంలో రావాల్సిన మార్పు కోసం తీస్తున్న ఈ చిత్రం నలుగురికి ఉపయోగ పడేవిధంగా ఉండాలన్నారు.సమాజంలో కొంతైనా మార్పు వస్తుందని ఏసీపీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా తీస్తున్న రక్షణ లఘు చిత్రంలో హీరో గా సంటి రమాకాంత్, దామర రాజేష్, వనపర్తి ప్రభాస్, స్వరూప రాణి, నిక్కత్, నిర్మల, రాజేశ్వరి, చైతన్య రాణి, జక్కుల స్వప్న, సిరిశెట్టి తిరుపతి గౌడ్, తదితర నటి నటీమణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు దామర శంకర్, దయానంద్ గాంధీ, మ్యాజిక్ రాజా, చంద్రపాల్, కొమ్ము కుమార్ యాదవ్, మేకల శ్రీకాంత్, పి ఎన్ పటేల్, ఉపేందర్, విజయ్ కుమార్, వంగ శ్రీనివాస్ గౌడ్, నాగభూషణం గౌడ్, డాక్టర్ శంకర్ లింగం, కళావతి ,మధు తదితరులు పాల్గొన్నారు.

# 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచిన జీవో నెం. 282 రద్దు చేయాలని జీవో దగ్ధం చేసి నిరసన తెలిపిన సిఐటియు






**జ్యోతి నగర్ ఎన్టిపిసి జులై6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచుతూ శనివారం జీవో ఆర్టీ నెంబర్ 282ను విడుదల చేసింది. ఎన్ టి పి సి రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో జీవో కాపీలను దగ్ధం చేసి నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి ప్రసంగించారు. వారు మాట్లాడుతూ,ఒక దిక్కు కార్మికుల హక్కులను హరిస్తూ 8 గంటల పని దినాన్ని 10 గంటలకు అవకాశం కల్పించే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు, ప్రచారాలు జరుగుతూ, జూలై 9న దేశవ్యాప్త సమ్మెకు సన్నద్ధం అవుతున్న ఈ సందర్భంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవోను తీసుకురావడం దుర్మార్గం. రాష్ట్రంలోని కాంగ్రెస్ కార్మిక వ్యతిరేక విధానాలు ఆలంబిస్తున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకమని చెప్తూనే మరోవైపు ఇలాంటి జీవో తేవడం దారుణం. ఈ జీవో ని తెచ్చి కార్మిక వర్గంలో అనేక గందరగోళాలు సృష్టించడమే కాకుండా, ఒక దిక్కు వారంలో 48 గంటలు అని చెప్తూనే, 6 గంటల తర్వాత అర్ధగంటకు తగ్గకుండా విరామం తప్పనిసరిగా ఇవ్వాలని పేర్కొనడం అంటే కార్మికుడు మరో ఆరు గంటలు చేయించుకునే అవకాశం యాజమాన్యాలకు పెట్టుబడుదారులకు వ్యాపారస్తులకు వెసులుబాటు కల్పిస్తున్నది. దీని అర్థం ఇంకా 12 గంటలు పని చేయించుకోవచ్చు అనే కదా! అంతేకాక మూడు నెలలకు 144 గంటలు ఓవర్ టైం చేయించుకోవచ్చు అని పేర్కొన్నారు. అంటే రోజుకు రెండు గంటలు పోటీ చేయించుకోవచ్చు అని దాని అర్థం. కానీ ఇప్పటికీ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 1988 ప్రకారంగా షాపులు, వ్యాపార సంస్థలు, షాపింగ్ మాల్స్, షోరూమ్ లలో పనిచేసే కార్మికులు 8 గంటలు మాత్రమే పని చేయాలి. కానీ ఆచరణలో కార్మికులు ఉదయం 9 గంటలకు వస్తే రాత్రి 10 గంటల వరకు పనిచేస్తున్నారు. ఆ విధంగా చట్టాన్ని ఉల్లంఘించినా ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఓటీలు ఇచ్చిన చరిత్ర లేదు. అలాంటిది 12 గంటల వరకు ప్రభుత్వమే చట్టం ద్వారా అవకాశం కల్పిస్తే ఇక వారి దోపిడీకి అడ్డు అదుపే ఉండదు. కార్మికులు కట్టు బానిసగా మారిపోతారు. అతనికంటే ఘనుడు ఆచంట మల్లన్న అన్నట్టుగా నరేంద్ర మోడీ తెస్తున్న నాలుగు లేబర్ కోడ్లు ఆచరణకు రాకముందే అతి ఉత్సాహంతో ప్రజాపాలన చేస్తున్న అని చెప్పుకునే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇలాంటి దుర్మార్గమైన జీవోను తేవడాన్ని కార్మిక వర్గం మొత్తం ఖండిస్తున్నది. వెంటనే ఈ జీవోను రద్దు చేయాలని కోరుతూ ఈరోజు ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో నిరసన తెలియజేయడంతో పాటుగా జీవో కాపీలను దగ్ధం చేశారు. సిఐటియు ఎన్ టి పి సి రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసనకార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి, జిల్లా కోశాధికారి ఎం రామాచారి, ఏరియా కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డి, సిఐటియు నాయకులు పి నాగలక్ష్మి, ఈదునూరు భూమయ్య, అక్కపాక శంకర్, టి రవీందర్, సునీత, బి. అర్జున్, లక్ష్మయ్య, ఆర్ వీరయ్య ,సిహెచ్ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జులై 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

దివంగత నేత భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గారి 39వ వర్ధంతినీ పురస్కరించుకొని ఆదివారం ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షుడు దాసరి విజయ్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ , మాట్లాడుతూ బాబు జగ్జీవన్రామ్ దళితుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటం చేసిన మహనీయుడని అన్నారు. అంతేకాకుండా 50 సంవత్సరాలు పార్లమెంట్ సభ్యునిగా 30 సంవత్సరాలు కేంద్రమంత్రిగా రికార్డు సృష్టించి భారత ఉప ప్రధానిగా సేవలందించడం జరిగింది కుల రహిత సమాజం కోసం దళిత బహుజనుల హక్కులను కాపాడేందుకు తన జీవితాన్ని సమాజం కోసం ధారపోసిన మహనీయుడని చెప్పారు అంతేకాకుండా తాను సేవలందించినందుకు ప్రభుత్వం ఉత్తమ పార్లమెంటేరియన్ గా గుర్తించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామాలయ కమిటీ చైర్మన్ గట్ల రమేష్
ముస్తఫా, దూళికట్ట సతీష్, పంజా శ్రీనివాస్, కాంపల్లి సతీష్, గడ్డం శ్రీనివాస్, గుడి కందుల రవి, ముల్లంగుల రమేష్, రాజు, తోపాటు దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు



# తభితా ఆశ్రమంలో ఎన్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ కుమారుని మొదటి జన్మదిన వేడుకలు

## ఆశ్రమం లోని చిన్నారులకి అన్నదానం .. బియ్యం నిత్యావసర సరుకులు పంపిణీ

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జులై 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టీపీసీ కాశీపల్లి కి చెందిన ఎన్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ కుమారుడు మేకల శ్రీయాన్స్ కార్తికేయ యాదవ్ మొదటి జన్మదిన వేడుకలు ఆదివారం తబిత ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక తబితా ఆశ్రమాన్ని సందర్శించి అక్కడ ఉన్న చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు.ఈ వేడుకలో భాగంగా ఆశ్రమ చిన్నారుల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహించడంతో పాటు బియ్యం, నిత్యావసర సరుకులు కూడా అందజేశారు. చిన్నారులతో కలిసి సమయం గడిపిన శ్రీధర్ యాదవ్ ఈ ఆనందాన్ని ఆశ్రమ చిన్నారులతో పంచుకోవడం చాలా సంతృప్తిని కలిగించిందని తెలిపారు.ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు మేకల శ్రీధర్ యాదవ్ కుటుంబాన్ని అభినందించి, వారి సేవా మనోభావాన్ని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో చెన్నూరు నాగరాజు శివకుమార్, మహేష్, నాగార్జున, మణిదీప్, రాజ్ కుమార్, ప్రవీణ్, శ్రీనివాస్, ముజ్జు, శశి, స్వామి తదితరులు పాల్గొన్నారు.



# పార్టీల రిజర్వేషన్ కాదు.. బీసీల చట్టబద్ధత రిజర్వేషన్ కావాలి..

**ఖమ్మం, జూలై 6 అక్షరం న్యూస్**

పూలే అంబేడ్కర్ అజ్ఞావేదిక ఆధ్వర్యంలో ఎన్ ఎస్ పి గెస్ట్ హౌస్ నందు లింగన్న బోయిన లక్ష్మణ్ అధ్యక్షతన బీసీ నాయకుల ముఖ్యుల సమావేశం నిర్వహించడం జరిగినది . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జస్టిస్ చంద్రకుమార్ ( హైకోర్టు రి-టైర్డ్ జడ్జి ) హాజరై 42శాతం రిజర్వేషన్ అమలు తర్వాతనే స్థానిక సంస్థల్లో ఎన్నికల్లోకి వెళ్లాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడమే కాకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఏమాత్రం బీసీలకు రిజర్వేషన్ ఇచ్చే చిత్తశుద్ధి లేదని తెలుస్తుంది.. తక్షణమే అసెంబ్లీలో జీవో పాస్ చేయాలని ఈ 42శాతం రిజర్వేషన్ విద్యా ఉపాధిలో కూడా అమలు చేయాలని.. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అగ్రకులాల్లో పేదల శాతాన్ని లెక్కించి అంతా మేరకే అమలు చేయాలని అన్నారు. బహుజన న్యాయకత్వాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ వెనకబడిన తరగతులు ఐక్యమై బహుజన రాజ్యం సాధించుకుంటేనే బహుజనల విముక్తి ఉందని అన్నారు. మరో వక్త మాజీ మార్కెట్ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ గారు మాట్లాడుతూ ఖమ్మం ప్రాంతంలోని ఒకే ఒక సామాజిక వర్గం అన్ని రంగాల్లోకి విస్తరించిందని అందువల్లనే కింది కులాలకు ఆత్మగౌరవం లేకుండా బతకాల్సిన పరిస్థితి వచ్చిందని కనుక బహుజనులకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం అని అన్నారు అందుకొరకు బహుజన కులాలు ఐక్యం చేసేందుకు ఖమ్మం ప్రాంతంలో బహుజనులు పనిచేయాలని సూచించారు . ఈ కార్యక్రమం లో బీసీటీ-చర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సుంకర శ్రీను , బహుజన పొలిటికల్ రాష్టనాయకులు పోడకంటి రాంబాబు , బీసీ నాయకులు పెరుగు వెంకటరమణ , బీసీ జేఏసీ నాయకులు చిటజు రమేష్ , పిట్టల రమణ , బాబురావు , ఉపేందర్ , వెంకయ్య తదిరులు పాల్గొన్నారు .



# పెద్దపల్లి బిజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా గుడ్ల సతీష్

**పెద్దపల్లి టౌన్ జూలై 06 అక్షరం న్యూస్**



భారతీయ జనతా పార్టీ సంస్తాగత పర్వంలో బాగంగా పెద్దపల్లి పట్టణ కమిటీని నియమించింది ఈ కమిటీ లో పట్టణ ప్రధాన కార్యదర్శిగా గుడ్ల సతీష్ నియమితులయ్యారు ఈ సందర్బంగా గుడ్ల సతీష్ మాట్లాడుతూ రానున్న మునిసిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పట్టణము లో పార్టీని మరింత బలోపేతం చేయడానికి నావంతు కృషి చేస్తానని పెద్దపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శిగా నా నియామకానికి సహకరించిన దుగ్యాల ప్రదీప్ జిల్లా అద్యక్షులు కర్ర సంజీవ్ రెడ్డి పట్టణ అధ్యక్షులు రాకేష్ జిల్లా కౌన్సిల్ సభ్యులు కావేటి రాజగోపాల్ సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వర్ రావ్ పొల్సాని సంపత్ రావ్ శిలారపు పర్వతాలు ఈర్ల శంకర్ ప్రతీ ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు

# ఘనంగా ఏకలవ్య జయంతి వేడుకలు.



**పెద్దపల్లి టౌన్ జూలై 6 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం ఏకలవ్య జయంతి వేడుకలు తెలంగాణ ఎరుకల ప్రజా సమితి జిల్లా అధ్యక్షుడు మానుపాటి రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏకలవ్య చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మానుపాటి శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మానుపాటి రవి మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత విలువ గల గురువు, శిష్యుల బంధాన్ని ఆనాటి కాలంలో తెలియపర్చిన వ్యక్తి ఏకలవ్యుడని కొనియాడారు. తెలంగాణలో నివసిస్తున్న 6 లక్షల ఎరుకల ప్రజల కోసం ప్రభుత్వమే అధికారకంగా జయంతి నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వమే స్థలం కేటయించి ఎకలవ్య విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎరుకల ప్రజా సమితి మహిళా జిల్లా అధ్యక్షురాలు లొకిని శారద, నాయకులు మానుపాటి సంపత్, రేవెల్లి శీనయ్య, రేవెల్లి సుమన్, మానుపాటి ఆంజనేయులు, మానుపాటి వెంకటేష్, అల్లెపు ఆంజనేయులు, లోకిని సది, రేవెల్లి సమ్మవ్వ, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసి కృష్ణ నగర్ లో 250 మొక్కలు నాటిన భగవతి యూత్




**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



పర్య వరణ పరిరక్షణలో భాగంగా శ్రీ భగవతీ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం 250 మొక్కలు కృష్ణానగర్ పరిధిలో మొక్కలు నాటారు. తొలి ఏకాదశిని పురస్కరించుకొని ఈ కార్యక్రమం చేపట్టారు. కృష్ణానగర్ లో ఖాళీగా ఉన్న స్థలాలు ఇళ్ళ ముందు ఈ మొక్కలు నాటి వీటిని కాపాడాల్సిందిగా స్థానికులను కోరారు. ఈ కార్యక్రమంలో కంకటి రవిగౌడ్, వోళ్లలా సురేష్, మామిడాల చంద్రయ్య, రాంపల్లి శ్రీనివాస్, మాచిడి మహేందర్ గౌడ్, పైడ సాయి, మామిడాల గణేష్, సాయినాథ్ రెడ్డి, బుద్దే సతీష్, బత్తిని శేఖర్ గౌడ్, శివ డాలియా, జుగల్ డాలియా, సునీల్ మనియార్, మాదాడి పవన్, రామ్మోహన్ గౌడ్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు .మన చుట్టూ ఉన్న ప్రకృతిని కాపాడటానికి మనవంతు కృషి చెయ్యాలి అని తెలియచేసారు.

# ఆల్ ఇండియా 10వ ర్యాంక్ సాధించిన రిత్విక్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



శ్రేష్ఠ అనుబంధ రెసిడెన్షియల్ పాఠశాలలో చదివేందుకు నిర్వహించిన ప్రవేశ పరీక్షలో పెద్దపల్లి జిల్లా గోదావరిఖని కి విఠల్ నగర్ కు చెందిన బూడిద రిత్విక్ఆల్ ఇండియా స్థాయిలో పదవ ర్యాంకు సాధించాడు.ప్రస్తుతం రుక్మాపూర్ సైనిక్ స్కూల్లో8వ తరగతి పూర్తి చేసుకున్న బూడిద రిత్విక్ ఇంతకుముందు కూడా నవోదయ,ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ తో పాటుసి.ఓ.ఈ. ఐఐటి గౌలిదొడ్డిలో కూడా సీటు సాధించాడు. చదువుల్లో ఇంతటి ప్రతిభను కనబరిచిన తన కుమారుడు రిత్విక్ కు తల్లితండ్రులు బూడిద లతా అశోక్,కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు బూడిద రిత్విక్ ను అభినందించారు.

# కరిగిరి శ్రీరంగనాథ క్షేత్రంలో తొలి ఏకాదశి వేడుకలు

**ఖమ్మం నగరం, జూలై 6 అక్షరం న్యూస్**

ఖమ్మం నగరంలో రంగనాయకులగుట్టపై కొలువై ఉన్న కరిగిరి శ్రీరంగనాథ క్షేత్రంలో తొలిఏకాదశి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు . తొలుత శ్రీ భూనీళాగోదాసమేత లక్ష్మీరంగనాథ స్వామి వారికి ప్రత్యేక అభిషేకమును ఆలయ అర్చకులు , బూరుగడ్డ వెంకటకృష్ణమాచార్యులు , వెంకట రంగనాథ్ , ఆచార్య సందీప్‌లు వేదమంత్రాలతో శాస్త్రో క్తంగా నిర్వహించారు . తొలి ఏకాదశిని శయన ఏకాదశి అని కూడా అంటారు . మన ఖమ్మం జిల్లాలో శయనమూర్తిగా వెలసిన ఏ-కై-క క్షేత్రం కరిగిరి శ్రీరంగనాథ క్షేత్రం కావడంతో భక్తులు స్వామివారి దర్శనానికి పో-టె-త్తారు . అనంతరం సుదర్శనహోమం , మహా పూర్ణాహుతి కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగినది . శ్రీరంగనాథ భక్త బృందం సభ్యులు మహిళా భక్తులు 11 సార్లు విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం చేశారు . ఈ కార్యక్రమంలో జూలకంటి సతీష్ కుమార్ , స్థానిక కార్పొరేటర్ రుద్రగాని శ్రీదేవి ఉపేందర్ , జంగం రమేష్ దంపతులు , గన్నవరపు శ్రీనివాసరావు , కందిబండ నరసింహారావు , ఈడే శ్రీనివాస్ , వంగవీటి అశోక్ , గరిణ? రవికుమార్ , బొల్లం యాకయ్య , స్థానిక భక్తులు , పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు .

# వందేభారత్‌కు త్రుటిలో తప్పిన ప్రమాదం..



మహబూబాబాద్, జులై 07: విశాఖపట్నం నుంచి హైదరాబాద్ వెళ్లే వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు త్రుటిలో ప్రమాదం తప్పింది. మహబూబాబాద్ జిల్లాలోని తాళ్లపూసపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో అప్ లైన్‌లో 428/11 వద్ద రైల్వే ట్రాక్‌పైకి వచ్చిన ఎద్దును వేగంగా వస్తున్న వందేభారత్ రైలు ఢీ కొట్టింది. దీంతో కొన్ని నిమిషాల పాటు ట్రాక్‌పై ఎక్స్‌ప్రెస్ రైలు నిలిచిపోయింది. ఈ ఘటనపై సమీపంలోని రైల్వే స్టేషన్ అధికారులకు వందేభారత్ సిబ్బంది సమాచారం అందించారు. దీంతో అధికారులతోపాటు సిబ్బంది ఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం ట్రాక్‌పై ఉన్న ఎద్దును తొలగించారు. అయితే ఈ ఘటనలో రైలు ఇంజన్ ముందు భాగం విరిగిపోయింది. ఆ తర్వాత రైలు సికింద్రాబాద్‌కు బయలుదేరింది. రైల్వే ట్రాక్‌పై వందేభారత్ నిలిచిపోవడంతో.. ఆ ట్రాక్‌పై వచ్చే రైళ్లను కొద్దిసేపు నిలిపివేశారు. ఈ సమయంలో వందేభారత్‌లోని ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. మరోవైపు ఈ ఎద్దు యజమాని కోసం సమీపంలోని రైల్వే స్టేషన్ అధికారులు గాలిస్తున్నారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఇప్పటికే చర్యలు తీసుకున్నట్లు స్టేషన్ అధికారులు చెప్పారు. మరోవైపు.. ఆంధ్రప్రదేశ్‌లో బాపట్ల జిల్లాలోని చీరాల ఫైర్ అఫీస్ గేటు వద్ద వందే భారత్ రైలు నిలిచిపోయింది. ఆదివారం వందేభారత్ రైలు.. కుక్కని ఢీకొట్టింది. అనంతరం ఎయిర్ బ్రేక్ పట్టేసింది. దీంతో రైలు అక్కడికక్కడే నిలిచిపోయింది. విజయవాడ నుంచి చెన్నై వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. దీంతో రైల్వే సిబ్బంది రంగంలోకి దిగి.. మరమ్మతులు చేపట్టారు. రైలు నిలిచిపోవడంతో.. అందులోని ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు

# రైల్వే ట్రాక్‌పై రెచ్చిపోయిన ఆటో డ్రైవర్..





## ఫుల్లుగా తాగి.. షాకింగ్ వీడియో

బీహార్ : బీహార్‌లో ఓ ఆటో డ్రైవర్ తాగిన మైకంలో ఊగిపోతూ నానా రభసా చేశాడు. రైల్వే ట్రాక్‌పై ఆటో తోలుతూ అరాచకం సృష్టించాడు. వెంటనే స్థానికులు అలర్ట్ కావడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ షాకింగ్ ఘటన తాలూకు వీడియో ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతోంది

ఇటీవల ఓ యువతి రైల్వే ట్రాక్‌పై కారు నడిపిన ఘటనను గుర్తుకు తెచ్చేలా ఉన్న ఈ ఉదంతం సీతామఢీ జిల్లాలో వెలుగు చూసింది. స్థానిక మీడియా కథనాల ప్రకారం, మేహసూల్ ప్రాంతంలో ఓ ఆటో డ్రైవర్ తాగిన మైకంలో ఆటోను ఏకంగా రైల్వే ట్రాక్‌పైకి తీసుకొచ్చాడు. తనకు తిరుగు లేదన్నట్టు ట్రాక్‌పై ఆటో తోలుతూ హల్‌చల్ చేశాడు. పక్క ఉన్న మరో ట్రాక్‌పై అదే సమయంలో ఓ రైలు రావడం చూసి స్థానికులు హడలిపోయారు. వెంటనే రంగంలోకి దిగి పెను ప్రమాదాన్ని తప్పించారు. రైల్వే అధికారులను అప్రమత్తం చేయడంతో పాటు ఆటో డ్రైవర్‌ను అడ్డగించి కిందకు దింపారు. ఆటోను పట్టాలపై నుంచి కిందకు తీసుకొచ్చారు. ఆ తరువాత కూడా ఆటో డ్రైవర్ నానా హంగామా సృష్టించాడు. ఒంటిపై షర్టు లేకుండా రైల్వే ట్రాక్స్‌పై నడుస్తూ కలకలం రేపాడు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం తెగ వైరల్ అవుతోంది. బీహార్‌లో ప్రస్తుతం మద్య నిషేధం అమలవుతున్న విషయం తెలిసిందే. రాష్ట్రంలోని మహిళల డిమాండ్ మేరకు సీఎం నితీశ్ కుమార్ మద్యాన్ని నిషేధించారు. అయితే, అక్రమ మార్గాల్లో మద్యం విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి. దీనిపై స్థానికంగా ఆందోళన వ్యక్తమవుతోంది. మద్య నిషేధాన్ని పక్కాగా అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# విపత్తుపై నారి!

## సింగరేణిలో తొలి మహిళా రెస్క్యూ బృందం
## 13 మంది యువతులకు శిక్షణ పూర్తి
## 14 రోజుల పాటు క్లాసుల నిర్వహణ
## ధ్రువీకరణ పత్రాలు అందజేసిన సీఎండీ




హైదరాబాద్: సింగరేణి సంస్థ తన 136 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా మహిళా రెస్క్యూ బృందాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ మేరకు కంపెనీ పరిధిలోని వివిధ పాంతాల్లో నిరుడు ఉద్యోగాల్లో చేరిన 13 మంది యువతులకు పెద్దపల్లి య్రైటింక్లయిన్ కాలనీలో 14 రోజులపాటు కఠోర శిక్షణిచ్చింది. బొగ్గు గనుల్లో ప్రమాదాలు సంభవించినప్పుడు అక్కడ ఊపిరాడని పరిస్థితిలో చిక్కుకుపోయే కార్మికులను బయటకు తీసుకురావడం, వారికి సీపీఆర్ చేయడం, ప్రాథమిక చికిత్స అందించడం, తదితర అంశాలపై యువతులకు శిక్షణనిచ్చారు. శనివారం వారికి హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ చేతుల మీదుగా ధ్రువీకరణపత్రాలను అందజేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థానాల్లో జరిగే రెస్క్యూ పోటీల్లో కూడా పాల్గొని సింగరేణికి మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. తమకు లభించిన శిక్షణపై బృందంలోని యువతులు సంతృప్తి వ్యక్తం చేశారు. రెస్క్యూ ఆపరేషన్లలో పాల్గొనాలనే ఆసక్తితోనే తాము శిక్షణ పొందామని, అందులో భాగంగా ఎన్నో కొత్త విషయాలు తెలుసుకోవడంతో పాటు ప్రమాదంలో చిక్కుకున్న వారిని బ్రీతింగ్ ఆపరేటర్స్‌తో ఎలా కాపాడాలో నేర్చుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రజ్యోతితో వారు ప్రత్యేకంగా మాట్లాడారు.

### తొలి త్రైమాసికంలో వందశాతం బొగ్గు రవాణా: ఎన్.బలరామ్

ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో బొగ్గు రవాణాలో 100 శాతం, బొగ్గు ఉత్పత్తిలో 99 శాతం లక్ష్యాలను సాధించామని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో అన్ని ఏరియాల్లోని జీఎంలతో త్రైమాసిక ప్రగతిపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బలరామ్ మాట్లాడుతూ జూలై నెలకు నిర్దేశించిన లక్ష్యాలు సాధించేందుకు రోజుకు 2.15 లక్షల టన్నుల బొగ్గు రవాణా, 1.80 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం సాధించాలని ఆదేశించారు. కొత్తగూడెంలో అన్ని అనుమతులు మంజూరైన వీకే ఓపెన్ కాస్ట్ గని భూమిపూజ ఈ నెలాఖరులో నిర్వహించాలని, ఇందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు.

# స్టాలిన్ పోరాటం వేరు..మాది పరిమితమైన హిందీ వ్యతిరేకతే

ముంబై: ఇరవై ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఠాక్రే సోదరులు ఉద్ధవ్, రాజ్ తొలిసారి మరాఠీ విజయోత్సవ వేడుకల్లో వేదికను పంచుకోవడం అందరిలోనూ ఆసక్తిని కలిగించింది. మహారాష్ట్ర రాజకీయాలు కీలక మలుపు తిరగున్నాయనే సంకేతాలను ఠాక్రే సోదరుల వ్యాఖ్యలు అందించాయి. ఇదే సమయంలో భాషాపరమైన హక్కుల కోసం డీఎంకే చేస్తున్న పోరాటం రాష్ట్రాల ఎల్లలు దాటి మహారాష్ట్రలో నిరసనల ప్రకంపనలు సృష్టించాయంటూ తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఠాక్రే సోదరులను అభినందించారు. దీనిపై ఉద్ధవ్ శివసేన తాజాగా స్పందించింది. హిందీ అంశంపై తమ వైఖరి, తమిళనాడు సీఎం వైఖరి వేర్వేరని, తాము హిందీకి వ్యతిరేకం కాదని, తమ వ్యతిరేకత పరిమితమైనదని ఆ పార్టీ నేత సంజయ్ రౌత్ తెలిపారు. హిందీపై వారి (డీఎంకే) వ్యతిరేకత వేరు. హిందీ మాట్లాడం, ఎవరినీ మాట్లాడనీయమనే విధానం వారిది. కానీ ఇక్కడ మహారాష్ట్రలో అది మా విధానం కాదు. మేము హిందీ మాట్లాడతాం. కానీ ప్రాథమిక పాఠశాలల్లో హిందీని బలవంతంగా రుద్దడానికి మేము వ్యతిరేకం. మా పోరాటం ఇంతవరకే పరిమితం' అని సంజయ్ రౌత్ చెప్పారు. హిందీ మాట్లాడకుండా తాము ఎవరినీ అడ్డుకోమని, తమకు హిందీ సినిమాలు, హిందీ థియేటర్లు, హిందీ మ్యూజిక్ ఇక్కడ ఉన్నాయని రౌత్ వివరించారు. కేవలం ప్రైమరీ పాఠశాలల్లో హిందీని బలవంతంగా రుద్దరాదన్నదే తమ పోరాటమని చెప్పారు. హిందీని బలవంతంగా రుద్దడంపై రెండు దశాబ్దాలుగా కేంద్రంతో విభేదిస్తున్న స్టాలిన్ శనివారంనాడు ఒక ట్వీట్‌లో ఉద్ధవ్, రాజ్ ఒకే వేదికపై కలుసుకోవడం, విజయోత్సవం జరుపుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. హిందీని బలవంతంగా రుద్దడాన్ని వ్యతిరేకిస్తూ సోదరులు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. భాషాపరమైన హక్కుల కోసం డీఎంకే దశాబ్దాలుగా పోరాటం సాగించి, ఆ ప్రయత్నాలను తిప్పికొడుతోందని, ఇప్పుడు రాష్ట్రాల ఎల్లలు దాటి మహారాష్ట్రలో నిరసనలు వెల్లువెత్తాయని అన్నారు. హిందీ ఇంపొజిషన్‌కు వ్యతిరేకంగా సోదరుడు ఉద్ధవ్ నాయకత్వంలో విక్టరీ ర్యాలీ జరగడం ఎంతో ఉత్సుకత కలిగించిందని ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.



# హైదరాబాద్‌లో దొంగల బీభత్సం.. తాళాలు పగులగొట్టి..



హైదరాబాద్: నగర శివారులోని అబ్దుల్లాపూర్‌మెట్‌లోని ఇనాంగూడలో దొంగలు బీభత్సం సృష్టించారు. శనివారం అర్ధరాత్రి మూడు రియల్ ఎస్టేట్ కార్యాలయాల తాళాలు పగులగొట్టి అందులోకి ప్రవేశించారు. ఆఫీసులో ఉన్న వస్తువులను చిందర వందరగా పడవేశారు. కంప్యూటర్లు, ప్రింటర్లు, కార్యాలయ ఫర్నీచర్ మొత్తాన్ని ధ్వంసం చేశారు. వరుసగా మూడు రియల్ ఎస్టేట్ కార్యాలయాలతో పాటు ఓ ఇంట్లో చోరీకి దొంగలు పాల్పడ్డారు. రియల్ ఎస్టేట్ ఆఫీస్‌లో పార్క్ చేసి ఉన్న ఇన్నోవా కారుని ధ్వంసం చేశారు. మరో ఇంట్లో ఉన్న కారుని వేసుకొని స్థానికంగా దర్జాగా తిరిగారు. ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. ఈ చోరీల్లో సుమారు రూ. 30 వేల నగదుని దొంగలు అపహరించారు. బాధితులు అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. స్థానికంగా ఉన్న సీసీ టీవీ కెమెరా ఫుటేజ్‌లను పరిశీలించారు. సీసీ టీవీలో రికార్డు అయిన ఫుటేజ్ ఆధారంగా దొంగల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. దొంగల ప్రవర్తనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. కాలనీల్లో పోలీసులు గస్తీ పెంచాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజలు ఆందోళన చెందవద్దని, భద్రత పరంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# డిజిటల్ అరెస్టు పేరుతో.. వృద్ధుడికి రూ.53 లక్షల కుచ్చుటోపీ



హైదరాబాద్: 77 ఏళ్ల ఓ వృద్ధుడిని డిజిటల్ అరెస్టు పేరుతో బెదిరించిన సైబర్ నేరగాళ్ల ముఠా.. రూ.53 లక్షలను కొల్లగొట్టిన ఉదంతమిది. అమీర్‌పేట్‌కు చెందిన బాధితుడికి.. సైబర్ నేరగాళ్ల నుంచి వీడియోకాల్ వచ్చింది. అవతలి వ్యక్తి తనను తాను ఢిల్లీ డీసీపీ రాజ్‌వీర్‌కుమార్‌గా పరిచయం చేసుకున్నాడు. "మీపై ఢిల్లీలో మనీల్యాండరింగ్ కేసు నమోదైంది. మీ ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతాల ద్వారా ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నట్లు నిర్ధారించాం. మీపై అరెస్టు వారెంట్ ఇష్యూ అయ్యింది" అని భయపెట్టాడు. బాధితుడి బ్యాంకు ఖాతాల్లో ఉన్న నగదును ఆర్బీఐ ఖాతాకు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. "ఒకవేళ మీ తప్పు లేదని తెలిస్తే.. ఆర్బీఐ మీ డబ్బును తిరిగి ఇచ్చేస్తుంది" అని నమ్మబలికాడు. అది నిజమని నమ్మిన బాధితుడు రూ.53 లక్షలను మోసగాళ్లు పేర్కొన్న బ్యాంకు ఖాతాలకు బదిలీ చేశారు. తన డబ్బు తిరిగి రాకపోవడంతో మోసపోయినట్లు గుర్తించి, సైబర్ క్రైమ్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# డిప్లొమోను ఇంటర్‌తో సమానంగా పరిగణించాలి: హైకోర్టు



హైదరాబాద్, జూలై 5 : స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (పాలిటెక్నిక్) డిప్లొమో కోర్సు ఇంటర్మీడియట్‌తో సమానమేనని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ డిప్లొమో పూర్తి చేసిన అభ్యర్థులను ఇంటర్ అర్హతగా నిర్ణయించిన కోర్సుల్లో ప్రవేశాలకు అనుమతించాలని ఆదేశించింది. ఇంటర్ అర్హతగా ఉన్న ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ డిప్లొమో కోర్సు (డీఈఈసెట్-2025) చేసేందుకు అనుమతించడం లేదంటూ మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌కు చెందిన హరీశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 2001లో జారీచేసిన జీవో 112 ప్రకారం పాలిటెక్నిక్ డిప్లొమోను ఇంటర్‌కు సమానంగా గుర్తించాల్సి ఉంటుందని తెలిపారు. ఏకీభవించిన హైకోర్టు ఆయనను కౌన్సెలింగ్‌కు అనుమతించి, అడ్మిషన్ ఇవ్వాలని ఆదేశించింది.

### పట్టాభూముల్లో కాల్వలు నిర్మిస్తే పరిహారమివ్వాలి -హైకోర్టు స్పష్టీకరణ

ప్రైవేటు పట్టా భూముల్లో ప్రధాన, పిల్ల కాలువలు నిర్మించాల్సి వస్తే 2013 భూసేకరణ చట్టం నిర్దేశిస్తున్న నిబంధనలను అనుసరించాలని హైకోర్టు స్పష్టం చేసింది. భూసేకరణ చేపట్టి, రైతులకు పరిహారం ఇచ్చిన తర్వాతే పనులు చేసుకోవాలని తెలిపింది. కాళేశ్వరం ప్రాజెక్టు 9వ ప్యాకేజీలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కోనారావుపేట మండలం మల్కపేట గ్రామ పరిధిలో చేపడుతున్న కాలువల పనులకు సంబంధించి దాఖలైన వ్యాజ్యంపై జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల భూముల్లో కాలువలు నిర్మించాల్సి వస్తే 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూసేకరణ చేపట్టి పరిహారం ఇవ్వాలని పేర్కొంది.

## కోదాడలో బయటపడినవి.. చాళుక్య భీమ నాటి రాగి పలకలు



కోదాడ,: సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో ఇటీవల బయటపడిన రాగి పలకలు వేంగి చాళుక్యుల నాటి భీమ-1 కాలానికి చెందినవిగా పురావస్తుశాఖ అధికారులు గుర్తించారు. కోదాడ పట్టణం ఖబ్రస్థాన్‌లో ఏప్రిల్ 29న గుంతలు తవ్వుతుండగా మట్టికుండలో తొమ్మిది సెట్ల రాగి పలకలు లభించాయి. వీటిని రెవెన్యూ సిబ్బంది హైదరాబాద్‌లోని పురవాస్తుశాఖకు పంపారు. ఇటీవల వీటిని రసాయనాలతో శుద్ధిచేసి వెంగి చాళుక్య భీమ-1 (క్రీ.పూ.888-918) కాలంనాటివిగా పురావస్తుశాఖ గుర్తించినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

మూడు రాగి పలకలపై సంస్కృతంలో చాళుక్య భీమ-1కు సంబంధించిన వివరాలున్నాయని పేర్కొన్నారు. అలాగే వరాహ, స్వస్తి త్రిభువనాంకుశతో కూడిన చిహ్నం ఉందని, రాగి పలకలపై ఉన్న సమాచారం చాళుక్యుల చరిత్రను తెలియజేస్తోందన్నారు. ఈ పలకలు సుమారు 50 కిలోల బరువు ఉన్నాయని, ప్రస్తుతం ఇవి తెలంగాణ వారసత్వశాఖ ఆధీనంలో ఉన్నాయని అధికారులు తెలిపారు.

# సమాజ శ్రేయస్సు కోసం సందేశాత్మక లఘు చిత్రాలను నిర్మించాలి

**– గోదావరిఖని ఏసిపి మడత రమేష్**

**– ఖనిలో 'రక్షణ' లఘు చిత్రం షూటింగ్ ప్రారంభం.**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 06 అక్షరం న్యూస్:**
యువకులందరూ సమాజ శ్రేయస్సు కోసం ముందుకు వచ్చి సందేశాత్మక లఘు చిత్రాలను నిర్మించాలని గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ అన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో తెలంగాణ లైఫ్ సినిమా ఛానల్ ఆధ్వర్యంలో రాపల్లి కుమార్ పటేల్ రచన దర్శకత్వం, నిర్మాణంలో 'రక్షణ'అనే లఘు చిత్రాన్ని ఆదివారం గోదావరిఖని ఏసిపి రమేష్ చేతుల మీదుగా ఆదివారం క్లాప్ కొట్టి షూటింగ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో మంచి మార్పు తీసుకోని వచ్చే విధంగా షార్ట్ ఫిల్మ్ లను నిర్మించాలన్నారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్నటువంటి 'విప్లవం', 'రౌడీయిజం' 'చదువు' ఈ మూడింటిని దృష్టిలో పెట్టుకొని సమాజంలో రావాల్సిన మార్పు కోసం తీస్తున్న ఈ చిత్రం నలుగురికి ఉపయోగ పడేవిధంగా ఉండాలన్నారు.సమాజంలో కొంతైనా మార్పు వస్తుందని ఏసీపీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా తీస్తున్న రక్షణ లఘు చిత్రంలో హీరో గా సంటి రమాకాంత్, దామర రాజేష్, వనపర్తి ప్రభాస్, స్వరూప రాణి, నిక్కత్, నిర్మల, రాజేశ్వరి, చైతన్య రాణి, జక్కుల స్వప్న, సిరిశెట్టి తిరుపతి గౌడ్, తదితర నటి నటీమణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు దామర శంకర్, దయానంద్ గాంధీ, మ్యాజిక్ రాజా, చంద్రపాల్, కొమ్ము కుమార్ యాదవ్, మేకల శ్రీకాంత్, పి ఎన్ పటేల్, ఉపేందర్, విజయ్ కుమార్, వంగ శ్రీనివాస్ గౌడ్, నాగభూషణం గౌడ్, డాక్టర్ శంకర్ లింగం, కళావతి ,మధు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లప్పుడూ ప్రజా సేవలో పాత్రికేయులు

**మానవ వికాస వేదిక కళామండలి రాష్ట్ర అధ్యక్షుడు రామస్వామి**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూలై 06 అక్షరం న్యూస్:**
ప్రజా సమస్యల కోసం శ్రమించేది పాత్రికేయులు మాత్రమే అని మానవ వికాస వేదిక కళామండలి రాష్ట్ర అధ్యక్షులు దాసరి రామస్వామి అన్నారు. ఆదివారం కమాన్ పూర్ ప్రెస్ క్లబ్లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఇటీవలే పెద్దపల్లి జిల్లా టియుడబ్ల్యూజే(ఐజేయు) ఎన్నికల్లో జిల్లా సంయుక్త కార్యదర్శిగా సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్, జిల్లా కార్యవర్గ సభ్యునిగా గాదె బాలయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారికి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాత్రికేయులకు స్వీట్లు తినిపించారు.నిరంతరం ప్రజా సమస్యల కోసం శ్రమించే జర్నలిస్టుల సేవలు మరువలేనివని దాసరి రామస్వామి అన్నారు. . ఈ సందర్భంగా రామస్వామి తో పాటు పులిపాక దేవ పలువురు మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తి సమాజంలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండకడుతూ సామాన్యులకు సంక్షేమ పథకాలు అందేందుకు కృషి చేసే వృత్తి జర్నలిజం అని పేర్కొన్నారు. జర్నలిస్టు గా జబ్బార్ ఖాన్ 30 సంవత్సరాల పైచిలుకు పాత్రికేయునిగా పనిచేస్తూ మండలంలోని సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులకు, ప్రభుత్వానికి తెలియజేస్తూ వార్త కథనాలు రాయడం సంతోషదాయకం అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో జబ్బార్ ఖాన్ , గాదెబాలు జిల్లా స్థాయిలో ఎన్నికవ్వడం కమాన్పూర్ మండలానికి గర్వకారణం అని అలాగే కమాన్పూర్ మండల నికిచెందినవారు కావడం మాకెంతో గర్వకారణమని, జబ్బార్ ఖాన్ మరియు గాదే బాలు మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు సేవలు అందించాలని కోరారు. అలాగే వీరితోపాటు పాత్రికేయులు బండ సాయి శంకర్ మరియు ఆరేపల్లి శంకర్లను సైతం శాలువాలతో అనంతరం సామ్రాట్ రాజేష్ పాత్రికేయులకు డైరీ పెన్ను మరియు అంబేద్కర్ ఫోటోలను అందజేశారు.ఈ మానవ వికాస వేదిక కళామండలి రాష్ట్ర అధ్యక్షులు దాసరి రామస్వామి, సామ్రాట్ రాజేష్, అంబటి కనకయ్య డాన్స్ మాస్టర్ దేవ కాసరవి సదయ్య లక్ష్మణ్ నర్సింగరావు ,మ్యాజిక్ శశి ,సంచు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి.

**హుస్నాబాద్/సిద్దిపేట జులై06(అక్షరం న్యూస్)**



భారత స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ తొలి దళిత ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి సందర్భంగా హుస్నాబాద్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య పోరాట యోధుడిగా,సమ సమాజ స్థాపనకు, అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్. ఈ దేశ తొలి దళిత ఉప ప్రధానిగా అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన గొప్ప పార్లమెంటేరియన్గా ఎనలేని ఖ్యాతిని సంపాదించుకున్న మహా నాయకుడు, అసలు ఈ దేశానికి ప్రధానమంత్రి కావాల్సిన అతన్ని కొన్ని అగ్రవర్ణ శక్తులు అడ్డుకొన్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. బాబుజగ్జీవన్ రామ్ ఆశయ సాధనకోసం బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐలేని మల్లికార్జున్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కన్నోజు రామకృష్ణ, వాల నవీన్, బత్తుల జగ్జీవన్, అఫ్రోజ్, మేకల వికాస్, రాజు నాయక్, వెంకటస్వామి, రాజేందర్, తిరుపతి నాయక్, అరవింద్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో స్వయంగా 500 మొక్కలు నాటిన సింగరేణి సిఎండి -ఎన్ బలరామ్

## ప్రతి అడుగు పచ్చదనం నినాదంతో ముందుకు పోవాలని కోరిన చైర్మన్









**జ్యోతినగర్ ఎన్టిపిసి జూలై 6పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రాష్ట్ర ప్రభుత్వ వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రామగుండం -1 ఏరియాలో సింగరేణి సిఎండి ఎన్. బలరామ్ పార చేత పట్టుకొని స్వయంగా 500 మొక్కలు నాటి అందరికీ స్ఫూర్తిగా నిలిచారు. తెలంగాణ ట్రీ మ్యాన్ గా పేరు తెచ్చుకున్న ఎన్. బలరామ్ 2019 నుండి ఇప్పటి వరకు ఆయన సింగరేణి వ్యాప్తంగా 52 ప్రదేశాలలోస్వయంగా 19,570 మొక్కలను నాటగా అవి నేడు వనాలుగా పెరుగుతున్నాయి.ఆదివారం నాటి కార్యక్రమంలో ఆయనతోపాటు ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ ఇంకా ఇతర అధికారులు, కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు కూడా పాల్గొని మరో 500 మొక్కలను నాటారు.ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని , ప్రతి అడుగు పచ్చదనం చేసేలా ప్రతి ఒక్కరూ తమకు గల ఖాళీ ప్రదేశాల్లో కనీసం మూడు మొక్కలను నాటాలని ,వాటిని పెంచాలని కోరారు. భావితరాలకు మన వారసులకు మనం ఆస్తులు ఇవ్వాల్సిన అవసరం లేదని మొక్కలను పెంచి వారికి అందిస్తే అదే గొప్ప ఆస్తి అని ఆయన పేర్కొన్నారు.సింగరేణి సంస్థ ఇప్పటికే 14 వేల హెక్టార్లలో ఏడు కోట్లకు పైగా మొక్కలను నాటిందని ,అవి నేడు పెద్ద వనాలుగా పెరుగుతున్నాయి అన్నారు. కాబట్టి సింగరేణి ప్రాంతాలు ఇతర ప్రాంతాల కన్నా తక్కువ ఉష్ణోగ్రతలు కలిగి ఉంటున్నాయని, ఇది కేవలం మొక్కలు నాటడం వలన మాత్రమే సాధ్యపడిందన్నారు. కొత్త గనులు ప్రారంభిస్తున్నప్పుడు, రోడ్ల విస్తరణ సందర్భంగా అక్కడ ఉన్న వృక్షాలను తొలగించాల్సి వచ్చినప్పుడు వాటిని నరికి వేయకుండా వాటిని ట్రాన్స్ లోకేషన్ పద్ధతిలో వేరేచోటికి తీసుకెళ్లి తిరిగి నాటడం జరిగిందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు వ్యక్తిగతంగా ప్రథమ ప్రాధాన్యతనిస్తూ మొక్కలు నాటుతూ వస్తున్నానని, తాను నాటిన మొక్కలు 40 మినీ వనాలుగా పెరగడం ఎంతోసంతోషంగా ఉందన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ ఈ ఏడాది 45 లక్షల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకుందని ,ఇప్పటికే సుమారు ఐదు లక్షల మొక్కలు నాటడం జరిగిందన్నారు. అన్ని ఏరియాల్లో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ఉధృతంగా చేపట్టాలని ఆయన కోరారు .ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ మాట్లాడుతూ ఒక సంస్థకు ఉన్నతాధికారిగా చైర్మన్ గా ఉన్న ఎన్. బలరామ్ స్వయంగా మొక్కలు నాటుతూ అందరికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని, ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సిఎంఓఎఐ అధ్యక్షులు బి. మల్లేష్, ఏఐటియుసి, డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, సేవా అధ్యక్షురాలు శ్రీమతి అనిత లలిత్ కుమార్ , ఏరియా ఉన్నతాధికారులు ఎజంట్స్ మేనేజర్లు, మరియు కార్మికులు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం

**బీజేపీ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు.**





**హుస్నాబాద్/సిద్దిపేట జులై 06(అక్షరం న్యూస్)**
శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం అనిబీజేపీ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు అన్నారు.హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, బీజేపీ నాయకులతో కలిసి డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి,నివాళులు అర్పించారు. అనంతరం పట్టణ కార్యదర్శి వడ్డెపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో నాగులమ్మ గుడి వద్ద, పాఠశాల వద్ద మొక్కలు నాటారు.ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ కాశ్మీర్కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే భారతీయ జాతీయ కాంగ్రెసు విధానాన్ని ముఖర్జీ వ్యతిరేకించాడు. ఒక రాష్ట్రానికి ప్రత్యేక జెండా, ప్రధానమంత్రి ఉండటాన్ని తీవ్రంగా నిరసించాడు. ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానమంత్రులు, రెండు జాతీయ పతాకాలు ఉండటాన్ని సహించలేమని పేర్కొన్నాడు. తమ దేశంలో నివసించడానికి ఒక రాష్ట్రంలో అర్హత లేకపోవడానికి, గుర్తింపు చూపవలసి రావడం తదితర కారణాల వల్ల 1953లో కాశ్మీర్ వెళ్ళి నిరాహారదీక్ష చేయాలని నిర్ణయించి సరిహద్దు వద్ద మే 11 న అరెస్టు అయ్యాడు. 370 ఆర్టికల్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవిత కాలం జాతీయ ఐక్యతకు, హిందూ మతాన్ని దేశవ్యాప్తంగా విస్తరింపచేయడానికి అనేక కృషి చేసాడని అన్నారు. ఆయన ఆశయాలను సహకారం చేస్తూ నరేంద్ర మోదీ ప్రభుత్వంను ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోళ్లపెల్లి వీరాచారి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కర్ణకంటి నరేష్ ,పట్టణ ఉపాధ్యక్షులు తోట సమ్మయ్య, గాదాసు రాంప్రసాద్, సీనియర్ నాయకులు వేముల దేవేందర్ రెడ్డి, పోలోజు రవీందర్ చారీ, కార్యదర్శి వడ్డెపల్లి లక్ష్మయ్య, కోశాధికారి అకోజు అరుణ్ కుమార్, అధికార ప్రతినిధి నారోజు నరేష్, బీజేవైయం పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్ చారీ, ఉపాధ్యక్షులు కాంసాని లక్ష్మణ్, బొప్పిశెట్టి సాయికుమార్, బూత్ అధ్యక్షులు బుర్ర రాజు, బొనగిరి రాజేష్, బీజేపీ నాయకులు ఒగ్గోజు రాంనారాయణ, అబ్బిడి లింగారెడ్డి, బీసా శ్రీకాంత్, సిరికొండ రమేష్, దాసారి బాలకృష్ణ, చీకట్ల మహేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో భగ్గుమన్న అంతర్గత పోరు

**దుగ్యాల ప్రదీప్ నియంతృత్వంపై ప్రభారీలు తీవ్ర ఆగ్రహం -జిల్లా అధ్యక్షుని ఆమోదం లేని కమిటీలు చెల్లవన్న ప్రభారీలు**



**పెద్దపల్లి టౌన్ జులై 06 అక్షరం న్యూస్**
పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో శనివారం ప్రకటించిన మండల మరియు పెద్దపల్లి మున్సిపల్ కమిటీలపై భారతీయ జనతా పార్టీలో అంతర్గత విభేదాలు భగ్గుమన్నాయి. జిల్లా అధ్యక్షుని సమ్మతి లేకుండా ప్రకటించిన ఈ కమిటీలు చెల్లవని వివిధ మండలాల ప్రభారీలు స్పష్టం చేశారు.పెద్దపల్లి,ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాలతో పాటు పెద్దపల్లి మున్సిపల్ కమిటీలను ఆయా అధ్యక్షులు ప్రకటించిన నేపథ్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో మండల ప్రభారీలు పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ కేంద్ర పార్టీ నిర్ణయం మేరకు దేశంలో సంఘటన సంరచన ద్వారా మండల కమిటీలను నియమించడం జరుగుతుందని తెలిపారు.దీనికి సంబంధించి మండల అధ్యక్షులు,మండల ప్రభారీలు కమిటీని ఏర్పాటు చేసి,దానిని జిల్లా అధ్యక్షుని ఆమోదంతో ప్రకటించాల్సి ఉంటుందని వారు గుర్తు చేశారు.అయితే, దుగ్యాల ప్రదీప్ కుమార్ తన సొంత పార్టీలా వ్యవహరిస్తూ, నియంతృత్వ ధోరణిలో పెద్దపల్లి నియోజకవర్గంలో తనకు నచ్చిన రీతిలో పార్టీకి వ్యతిరేకంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని ప్రభారీలు ఆరోపించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి అమ్ముడుపోయి,డబ్బులు తీసుకొని పార్టీని భ్రష్టు పట్టించారని దుగ్యాల ప్రదీప్ కుమార్పై విమర్శలు గుప్పించారు. 130 గ్రామాలు ఉన్న నియోజకవర్గంలో కేవలం 10 నుండి 20 గ్రామాలే పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారని పేర్కొన్నారు.పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కర్రె సంజీవరెడ్డిని అడుగడుగునా అడ్డుకుంటూ,ఆయనకు వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ప్రభారీలు మండిపడ్డారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి వద్ద డబ్బులు తీసుకొని నియోజకవర్గంతో తనకు సంబంధం లేదన్నట్టు ముఖం చాటేశారని దుగ్యాల ప్రదీప్ కుమార్పై తీవ్ర ఆరోపణలు చేశారు.తాను ప్రత్యక్షంగా పోటీ చేసిన ఎమ్మెల్యే ఎన్నికల్లో సొంత గ్రామంలోని సొంత బూత్లో కేవలం 20 ఓట్లకే పరిమితమైన దుగ్యాల ప్రదీప్ కుమార్, పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో బీజేపీ పటిష్టతకు చేసిన కృషి ఏంటిదని,అలాగే పార్టీని భ్రష్టు పట్టించడానికి చేసిన ప్రోత్సాహం ఎంత అని ప్రశ్నించారు.జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డిని అడుగడుగునా అడ్డుకుంటూ వారికి వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ,కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ని విమర్శిస్తూ కరీంనగర్లో దుగ్యాల ప్రదీప్ కుమార్ తన అనుచరగణంతో పత్రికా సమావేశం పెట్టడం నిజం కాదా అని నిలదీశారు.ఇకనైనా ప్రదీప్ కుమార్ బుద్ధి తెచ్చుకొని పార్టీని అభాసుపాలు చేసే ఇలాంటి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు ఆపాలని హెచ్చరించారు. కార్యకర్తల పైన కేసులు పెట్టించడం,వారి మధ్య గొడవలు పెట్టించడం దుగ్యాల ప్రదీప్ కు వెన్నతో పెట్టిన విద్య అని ప్రభారీలు తెలియజేశారు.అసెంబ్లీ ఎన్నికలు అయిపోయినప్పటి నుంచి కనుమరుగైన ప్రదీప్ కుమార్,కేవలం తాను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉండడం ఆ పదవిని తన స్వార్థం కోసం ఉపయోగించుకుంటూ తన ఆదేశాలతో నియోజకవర్గంలో కార్యక్రమాలను నిర్వహించడం తన నియంతృత్వ,కులహంకార ధోరణికి నిదర్శనమని ప్రభారీలు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జంగ చక్రధర్ రెడ్డి,కంకణాల జ్యోతిబసు,గర్రెపెల్లి నారాయణస్వామి,పల్లె సదానందం,కొమ్ము తిరుపతి,రామినేని రాజేంద్రప్రసాద్,పర్స సమ్మయ్య,మటం నర్సింగం,వెల్లంపల్లి శ్రీనివాస్,బెజ్జంకి దిలీప్,కారంగుల నవీన్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్ర అజరామరం

### ... సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 6 /తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల మహాసభ పోటు ప్రసాద్ ప్రాంగణంలో నిర్వహించారు. మొదట సీనియర్ నాయకులు నల్లమోతు నరసింహారావు జెండా ఆవిష్కరించారు అనంతరం నల్లామోతు నరసింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కి అశేషమైన చరిత్ర ఉంది అని బడుగు బలహీన వర్గాల కోసం పహర్నిశలు బోరు సాగించిన చరిత్ర దేశ నలుమూలలలో ఏ రాష్ట్రం పోయిన భారత కమ్యూనిస్టు పార్టీ పోరాట ప్రతిభ ఉంటుందని భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి కావస్తున్న సమయంలో భారత కమ్యూనిస్టు పార్టీ విజయాలను నిమారి వేస్తూ భవిషత్ కి బాటలు వెయ్యాలని అయన అన్నాను భవిషత్ లో కమ్యూనిస్టు పార్టీ ఈ మతోన్మాద శక్తులను యండగట్టి ప్రజలను చైతన్యం చెసే విదంగా ఉండాలని ఆయన అన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అయన అన్నాను ఈ కేంద్ర ప్రభుత్వం నిర్వహించేటువంటి ఆపరేషన్ కగార్ ను వెంటనే ఆపాలని అమెరికా సామ్రాజ్యానికి తొత్తుల పనిచేసే వ్యవహారిని మోడీ మార్చుకుని భారత దేశ సార్వభౌమిక అధికారాన్ని కాపాడాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వర్లు, దండు ఆదినారాయణ, జాగర్లమూడి రంజిత్ కుమార్, రావి శివరామకృష్ణ, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మద్దోజు శ్రావణ్ కుమార్,ఏఐటియుసి జిల్లా సహాయక కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ, రైతు సంఘం జిల్లా నాయకులు నల్లమోతు నరసింహారావు, సిపిఐ మండల కార్యదర్శి ఓర్స్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షుడి ఒంటెద్దు పోకడపై ఫిర్యాదు

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన కెపి రాజు

### అధ్యక్షుడు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని ఫిర్యాదు..





**వికారాబాద్, జులై 6, అక్షరం ప్రతినిధి:**

వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి ఒంటెద్దు పోకడలతో జిల్లాలో బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు అయోమయంలో ఉన్నారని, ఇంతకు మేము పార్టీలో ఉన్నామా లేదా..? అనేలా పరిస్థితులు ఉన్నాయని ఆదివారం బిజెపి తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడు రామచందర్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి ఫిర్యాదు చేశానని వికారాబాద్ బిజెపి సీనియర్ నాయకులు కెపి రాజు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ఈమద్యే బిజెపి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ఒంటెద్దు పోకడలతో సీనియర్ నాయకులను కలుపుకొని పోవడం లేదని ఆరోపించారు. అలాగే ఆదివారం జిల్లా కేంద్రంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశర్ రెడ్డితో ప్రారంభోత్సవం చేసిన కార్యక్రమానికి మాకు ఎలాంటి ఆహ్వానం పంపలేదని మండిపడ్డారు. ఈ విషయమై చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశర్ రెడ్డికి కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు. కావున జిల్లా అధ్యక్షుడి తీరుపై పార్టీ పరమైన చర్యలు తీసుకొని జిల్లాలో బిజెపిని కాపాడాలని కోరినట్లు తెలిపారు.

## ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుని మర్యాదపూర్వకంగా కలిసిన..

### ఖమ్మం జిల్లా యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 6/ తల్లాడ (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు ఎడ్లవల్లి వెంకటస్వామి ని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి, శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా యువజన నాయకులు అడపా అనిల్ చౌదరిని జిల్లాలోని పార్టీ విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం జిల్లాలో ఎన్ ఎస్ యు ఐ నుంచి సూచనలు చేశారు.దానికి సానుకూలంగా స్పందించిన వెంకట స్వామి త్వరలోనే అన్ని పనులు భర్తీ చేద్దామని హామీ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం అనిల్ వెంట వరికొల్లి వంశీ ఉన్నారు.


# వీరభద్రాచారికి వైద్య పండిత" బిరుదు ప్రధానం..

## పారంపర్య వైద్య లో ఘనత సాధించిన ఖమ్మం వాసి రామడుగు వీరభద్రాచారి..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 6 (అక్షరంన్యూస్)**

ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ పారంపర్య ఆయుర్వేద వైద్యులు రామడుగు వీరభద్రాచారి కి "వైద్య పండిత" బిరుదు లభించింది.తెలంగాణా పారంపర్య వైద్య మహా సంఘం ప్రథమ వార్షికోత్సవం, నిరంతర పారంపర్య ఆయుర్వేద వైద్య విజ్ఞాన సదస్సు జూలై 4,5,6 తేదీలలోయాదగిరి గుట్టలోని అఖిల భారత పద్మ శాలి అన్న సత్రంలో సంఘం అధ్యక్షులు దొంత యాత్రి మహర్షి అధ్యక్షతన జరిగాయి.ఈ సందర్భంగా ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ పారరర్య ఆయుర్వేద వైద్యులు,జాతీయ పారంపర్య వైద్య మహా సంఘం కార్యవర్గ సభ్యులు తెలంగాణా పారంపర్య వైద్య మహా సంఘం గౌరవ సలహాదారు. వైద్య రామడుగు వీరభద్రాచారిగత 45 సంవత్సరాలనుండి పారంపర్య ఆయుర్వేద వైద్యునిగా అనుభవం సంపాదించుకుని వివిధ రకాల దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న రోగులకు వైద్య సేవలందిస్తున్నందుకు గాను గౌరవ పురస్కారం "వైద్య పండిత" బిరుదును పారంపర్య వైద్యమహా సంఘం తెలంగాణా అధ్యక్షులు దొంత యాత్రి మహా రుషి, ఆంధ్రప్రదేశ్ పారంపర్య వైద్య మహా సంఘం,గౌరవాధ్యక్షులు చంద్రశేఖర రాజు ,ప్రముఖ పారంపర్య వైద్యులు జాతీయ పారంపర్య వైద్య మహా సంఘం ఉపాధ్యక్షులు ఎండి.జమాల్ ఖాన్ చేతుల మీదుగా ఆదివారం అందుకున్నారు. వీరభద్రాచారి ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ, జాతీయస్థాయిలోను అనేక పురస్కారాలను అందుకున్న విషయం తెలిసిందే.ఈ కార్యక్రమంలోఆంధ్రప్రదేశ్ పారంపర్య వైద్య మహా సంఘం గౌరవాధ్యక్షులు చంద్రశేఖరరాజు,తెలంగాణా సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ పంతులు రఘుపతి,స్థానిక శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ,ఏపి,తెలంగాణా, కేరళ,కర్ణాటక,తమిళనాడు ఛత్తీస్ ఘడ్,జార?ండ్ తోపాటు పలు రాష్ట్రాలనుండి పారంపర్య వైద్యులు,వైద్య పండితులు పెద్ద సంఖ్యలో ఈ సదస్సుకు హాజరయ్యారు. వీరభద్రాచారి కి "వైద్య పండిత బిరుదు" సాధించటం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు. తను చేసిన కృషికి లభించిన గౌరవానికి వీరభద్రాచారి అతిథులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



PAARAMPARYA VAIDYA MAHA SANGAM
Telangana
VAIDYA PANDITHA
Vaidya Ramadugu Veerabhadra Chary
Traditional Healer, Kammam.
This is hereby honoured with
Paaramprya Vaidya Mahasangam
Award in appreciation of his and family's dedication in rendering the noble services to the needy people.
Given in the National Traditional Healers Training Workshop, at Yadagirigutta, Telangana on 04th to 6th July 2025.
Donthu Yatri Maha Rushi
President
Paaramparya Vaidya Mahasangam
Telangana
Dr. Panthulu Raghupathi M.D. (Ay.)



## రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంచాలి ...

### అవసరం లేని ఎరువులు రైతులకు అంటగట్టడం విరమించుకోవాలి..

### తెలంగాణ రైతు సంఘం



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 6 /వైరా (అక్షరంన్యూస్)**

వైరా:- రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంచాలి అని, అవసరం లేని ఎరువులు రైతులకు అంటగట్టడం విరమించుకోవాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు అన్నారు. ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో రైతు సంఘం మండల అధ్యక్షులు మల్లెంపాటి రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాంబాబు, చలపతిరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా యూరియా ఉత్పత్తి తగించి, సరఫరా లో కోత పెట్టుంతుంది అని అన్నారు, కేంద్ర ప్రభుత్వం సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు చేయకుండా ప్రైస్ డెఫిషియన్సీ పేమెంట్ స్కీం పీడీపీఎస్ విధానం ద్వారా ప్రవైట్ సంస్థలను ప్రోత్సహించడం రైతులకు నష్టం అన్నారు, సాగర్ ఆయకట్టు , వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో సాగు నీరు సత్వరమే విడుదల కు చర్యలు తీసుకోవాలని కోరారు, ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే సర్వీస్ రోడ్డులు రైతులు పంట పొలాల్లో కు వెళ్ళుటకు ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు, ఖమ్మం జిల్లాలో పెండింగ్ లో ఉన్న రైతు రుణమాఫీ పూర్తి చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం పట్టణ కమిటీ సభ్యులు పైడిపల్లి సాంబశివరావు, బెజవాడ వీరభద్రం, కొత్తా సీతారామయ్య, పారుపల్లి శ్రీనాథ్, వడ్లమూడి మధు, కామినేని రవి, పాసంగులపాటి చలపతిరావు, యనమద్ది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 9వ తారీఖున జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి ..

### వైరా సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 6/ వైరా (అక్షరంన్యూస్)**

ఈ నెల 9వ తారీఖున దేశవ్యాప్తంగా జరుగు అఖిలపక్ష యూనియన్ ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి అని సిపిఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వైరా దాసాపురం అడ్డా వద్ద పత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి యామాల గోపాలరావు ఏఐటిసి మండల కార్యదర్శి గారపాటి అశోకులు మాట్లాడుతూ 9వ తారీఖున సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని దేశంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను పూర్తిగా విచ్ఛిన్నం చేయటానికి పూనుకున్నదని అన్ని చట్టాలను రద్దు చేస్తూ కుదించి నాలుగు నల్ల చట్టాలుగా వెలుగులోకి తీసుకు రావాలని విశ్వ ప్రయత్నం చేస్తున్నది ఈ నాలుగు చట్టాలను రద్దు చేయాలని కార్మికులకు ఉపయోగపడే చట్టాలను అలాగే ఉంచాలని తెలియజేయడం కోసం ఈ సార్వత్రిక సమ్మె ద్వారా కేంద్రానికి తెలియ చేయటం కోసం ఈ సార్వత్రిక సమ్మె జరుగుతున్నదని ఈ సందర్భంగా ఆటో కార్మికులు కార్మిక కర్షక వర్గం అందరూ ఈ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ఎఐటియుసి యూనియన్ అధ్యక్షులు రామకృష్ణ నాయకులు రాంబాబు ,శ్రీను, బాబురావు, తిరుపతయ్య ,బాబు ,కిషోర్ ,వేణు, మునేసు ,హుస్సేన్ ,గోపి ,ఉపేంద్ర, వెంకటేశ్వర్లు ,వెంకటి, రమేష్ ,గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపూడి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 6/ వైరా (అక్షరంన్యూస్)**

ఎటువంటి ఆర్థిక స్తోమత లేక వృద్ధాశ్రమల్లో జీవిస్తున్న వృద్ధులకు అన్ని విధాలుగా సహకరించాలని ఉద్దేశంతో వృద్ధాశ్రమానికి పలు విధాలుగా తోడ్పాటున అందిస్తున్నామని వాసవి క్లబ్ జిల్లా అధికారి పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. గొల్లపూడి వృద్ధాశ్రమం నందు క్లబ్ అధ్యక్షులు రాయల నాగేశ్వరరావు అధ్యక్షతన వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుట్ట బడి పాఠశాల యందు ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేస్తున్న యాస కృష్ణకుమారి తండ్రి కీర్తిశేషులు లక్ష్మీ నరసయ్య ఐదవ వర్ధంతి సందర్భంగా వృద్ధాశ్రమం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మైలవరపు శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి గుండెల శరణ్, తాడికొండ రాము, యాస కృష్ణకుమారి, కొణతం రాజారావు, బండారు కృష్ణారావు, మొరిశెట్టి జనార్దన్, శ్రీను ,నరేష్, సైదమ్మ, ఆశ్రమ నిర్వాహకులు నరసింహారావు, కవిత తదితరులు పాల్గొన్నారు.

## 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి..

### ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ

### వైరా మండల అధ్యక్షురాలు బాణాల వెంకట్రావమ్మ పిలుపు ..




**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 6/ వైరా ( అక్షరంన్యూస్)**

దేశవ్యాప్తంగా ఈనెల తొమ్మిదో తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఈ సమ్మెకు దేశంలో గల అన్ని ట్రేడ్ యూనియన్లు మరియు రైతు సంగం వ్యవసాయ కార్మిక సంఘం, అన్ని ప్రజా సంఘాలతో పాటు భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా )కూడా మద్దతు తెలుపుతూ ప్రత్యక్షంగా సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, వైరా మండల అధ్యక్షురాలు బాణాల వెంకట్రావమ్మ కోరారు. వైరా మండలం దాచాపురం గ్రామంలో ఐద్వా నూతన గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది.ఐద్వా గ్రామ అధ్యక్షురాలుగా మాగంటి సుందరమ్మ , కార్యదర్శిగా మాగంటి నాగమణి, ఉపాధ్యక్షురాలుగా మాగంటి పుల్లమ్మ, సహాయ కార్యదర్శిగా పుల్లమ్మ,మాగంటి భాగ్యమ్మ మరో 15 మందితో కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ మాట్లాడుతూ దేశంలో ప్రతి రోజు ఎక్కడో చోట స్త్రీలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు హత్యలు జరుగుతున్నాయని గత పది సంవత్సరాల మోడీ పాలలో అవి మరింత ఎక్కువ అయ్యాయని ఆమె విచారం ఎలా బుచ్చారు. కేంద్ర బిజెపి పాలనలో మైనార్టీలపై, క్రిస్టియన్ ల పై దాడులు జరుగుతున్నాయని వాటిని ఎదుర్కొనేందుకు మహిళలు ఉద్యమాలలోకి వచ్చి ప్రతి ఘటించాలని కోరారు. మన రాజ్యాంగంలో రాసుకున్న లౌకికత్వం,ప్రజాస్వామ్యం, సార్వభౌమత్వానికి తూట్లు పొడిచే విధంగా పరిపాలన సాగిస్తూ రాజ్యాంగంలోకి హిందూ మత తత్వ, ఆర్ఎస్ఎస్ భావాలను చొప్పించాలని చూస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వ విధానాలను రాజకీయపక్షాలు, ప్రగతిశీల వాదులు, ఖండించి పోరాడాలని కోరారు. ఈ సమావేశంలో ఎం నాగేంద్ర, ఎం తులసి, వేల్పుల వసంత, వేల్పుల మణెమ్మ, మాగంటి జమలమ్మ, మాగంటి మారతమ్మ, వేల్పుల చిట్టెమ్మ, వేల్పుల రాజ్యలక్ష్మి, మాగంటి మరియమ్మ, దయామణి, కల్పన సావిత్రమ్మ, నాగరత్నమ్మ తేరేజమ్మ అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## పుచ్చకాయల వీరభద్రం కుటుంబంను పరామర్శించిన...

### మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి,

- ఎమ్మెల్యే కోరం కనకయ్య



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 6 (అక్షరంన్యూస్)**

కామేపల్లి మండలం తాళ్ల గూడెం గ్రామానికి చెందిన టిపిసిసి మెంబర్, కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం యాదవ్, పుచ్చకాయల వీరనారాయణ యాదవ్ ల మాతృమూర్తి అచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య డిసిసిబి డైరెక్టర్లు మేకల మల్లిబాబు యాదవ్, బొర్రా రాజశేఖర్ అచ్చమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబమును పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రత్యక్ష దైవమైన జన్మనిచ్చిన తల్లి మరణం ప్రతి బిడ్డకు ఆశనిపాతం లాంటిదని, అమ్మ మనకు పంచిన ప్రేమను గుర్తు చేసుకుంటూ జీవితంలో సాగిపోవాల్సిందిగా పొంగులేటి సూచించారు. తదనంతరం కొత్త లింగాల సెంటర్ లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విట్ట శ్రీను శాలువా కప్పి బొకే ఇచ్చి సత్కరించి తన అభిమానాన్ని చాటుకున్నాడు. పొంగులేటి రాకడ తెలిసిన అభిమానులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గింజల నర్సిరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, ధనియాకుల హనుమంతరావు జగన్నాథ రెడ్డి, గోపిరెడ్డి, మాలోత్ సరి రాం, రాయల లక్ష్మయ్య, పుచ్చకాయల సత్యనారాయణ, మద్దిని నరసింహారావు, సత్తి వీరబాబు బొడ్డు లక్ష్మీనారాయణ, భూక్య నాగేంద్రబాబు గుగులోత్ రవి, సుశీల, జరుపల లక్ష్మణ్, చింటూ, రామకృష్ణ, సుమన్, మోహన్, , భానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, తోటకూరి శివయ్య, శీలం పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టియుసి కృషితో క్వార్టర్స్‌కి పెయింటింగ్ కోసం 20లక్షలు మంజూరు

### - ఆర్జీ 3 ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 06 అక్షరం న్యూస్:**





ఐఎన్టియుసి ఆధ్వర్యంలో ఆర్జి త్రి ఏరియాలోని అన్ని క్వార్టర్స్ కి పెయింటింగ్ కోసం వివిధ మీటింగ్ లలో చర్చించి, పలుమార్లు యాజమాన్యానికి విన్నవించగా ఆదివారం పెయింటింగ్ వేయడానికి 20లక్షలు మంజూరు అవ్వడం జరిగింది.త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుందని దీనితో కార్మికుల కాలనీలలో ఉల్లాసవసవంతమైన వాతావరణం ఏర్పాటు అవుతుంది.ఇవే కాకుండా కార్మికుల క్వార్టర్స్ లో ఉన్న మిగతా సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ పక్షాన కూడా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. పెయింటింగ్ కోసం నిధుల మంజూరుకు సహకరించిన ఏరియా జిఎం నరేంద్ర సుధాకర్ రావుకు ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి ధన్యవాదములు తెలిపారు.

## నిత్యవసర వస్తువులు, దుస్తులు అందజేత

### సామాజిక కార్యకర్త పొన్నాల నాగరాజు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జులై 06 :**

రఘునాథపల్లి మండలం మండేలగూడెం గ్రామంకు చెందిన పిట్టల నరేందర్ ఇటీవల మృతి చెందడం జరిగింది. ఆకుటుంబానికి నేను ఉన్నాను అంటూ తన వంతు సహాయంగా సామాజిక కార్యకర్త పొన్నాల నాగరాజు మృతి చెందిన పిట్టల నరేందర్ కుటుంబానికి 25కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులు, కుటుంబ సభ్యులకు చీర, పిల్లలకు దుస్తులు. బ్లాంకెట్ వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పొన్నాల నాగరాజుకు నరేందర్ కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలియ జేశారు. గ్రామంలో సామాజిక కార్యకర్త పొన్నాల నాగరాజు చేస్తున్న సేవలను పలువురు కొనియాడారు

## ఏకాదశి పర్వదినాన ఘనంగా బోనాలు.





**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 6/(అక్షరం న్యూస్)**

ఉప్పరపల్లి గ్రామంలో ఆదివారం నాడు ఏకాదశి పర్వదినం సందర్భంగా కురుమ గొల్లలు అందరు ఆడపడుచులు కలిసి ఒకేసారి బోనాలతో ఉప్పరపల్లి పురవీధులలో తిరుగుతూ బీరయ్య దేవుడికి ఘనంగా బోనాలు మొక్కులు చెల్లించి, గొర్రె పొట్టేలు బలి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుండే ఐలయ్య, కంచ మల్లయ్య,కుండే చంద్రయ్య, కంచ వీరయ్య, కంకల శ్రీను, కంచ శ్రీనివాస్,కొండ వీరయ్య, కుండే వెంకన్న, ఆల్లి వెంకన్న, యారా మధు, కంచ అశోక్, కంకాల కుమారస్వామి, యారా ముత్తయ్య, కంచ భద్రయ్య, కంచ కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# పార్టీల రిజర్వేషన్ కాదు..

## బీసీల చట్టబద్ధత రిజర్వేషన్ కావాలి..జస్టిస్ చంద్రకుమార్

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 6 (అక్షరంన్యూస్)**



ఖమ్మం : పూలే అంబేద్కర్ అజ్ఞావేదిక ఆధ్వర్యంలో ఎన్ ఎస్ పి గెస్ట్ హౌస్ నందు లింగన్న బోయిన లక్ష్మణ్ అధ్యక్షతన బీసీ నాయకుల ముఖ్యుల సమావేశం నిర్వహించడం జరిగినది . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జస్టిస్ చంద్రకుమార్ ( హైకోర్టు రిటైర్డ్ జడ్జి ) హాజరై 42% రిజర్వేషన్ అమలు తర్వాతనే స్థానిక సంస్థల్లో ఎన్నికల్లోకి వెళ్లాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడమే కకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఏమాత్రం బీసీలకు రిజర్వేషన్ ఇచ్చే చిత్తశుద్ధి లేదని తెలుస్తుంది.. తక్షణమే అసెంబ్లీలో జీవో పాస్ చేయాలని ఈ 42% రిజర్వేషన్ విద్యా ఉపాధిలో కూడా అమలు చేయాలని.. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అగ్రకులాల్లో పేదల శాతాన్ని లెక్కించి అంతా మేరకే అమలు చేయాలని అన్నారు. బహుజన న్యాయకత్వాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ వెనకబడిన తరగతులు ఐక్యమై బహుజన రాజ్యం సాధించుకుంటేనే బహుజనల విముక్తి ఉందని అన్నారు. మరో వక్త మాజీ మార్కెట్ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ గారు మాట్లాడుతూ ఖమ్మం ప్రాంతంలోని ఒకే ఒక సామాజిక వర్గం అన్ని రంగాల్లోకి విస్తరించిందని అందువల్లనే కింది కులాలకు ఆత్మగౌరవం లేకుండా బతకాల్సిన పరిస్థితి వచ్చిందని కనుక బహుజనులకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం అని అన్నారు అందుకొరకు బహుజన కులాలు ఐక్యం చేసేందుకు ఖమ్మం ప్రాంతంలో బహుజనులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బీసీటీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సుంకర శ్రీను , బహుజన పొలిటికల్ రాష్టనాయకులు పోడకంటి రాంబాబు , బీసీ నాయకులు పెరుగు వెంకటరమణ , బీసీ జేఏసీ నాయకులు చిటజు రమేష్ , పిట్టల రమణ , బాబురావు , ఉపేందర్ , వెంకయ్య తదిరులు పాల్గొన్నారు .

## 6 వ రోజు చేరుకున్న

# నారాయణపురం రైతుల దీక్షలు

### పట్టాలి ఇవ్వండి పొంగులేటి సార్! అంటూ చిన్న పిల్లలు వినూత్న నిరసన.

**మహబూబాబాద్ / కేసముద్రం/ జూలై 6/ (అక్షరం న్యూస్)**

ఎంజాయ్ మెంట్ సర్వే ప్రకారం తమ వ్యవసాయ భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మండలంలోని నారాయణపురం గ్రామంలో చేస్తున్న రిలే నిరాహార దీక్ష ఆదివారం నాటికి ఆరవ రోజులకు చేరింది. ఈ సందర్భంగా చిన్నపిల్లలతో పట్టాలి ఇవ్వండి పొంగులేటి సార్! అంటూ వినూత్న నిరసన చేసి రిలే నిరాహార దీక్షలో కూర్చున్న చిన్నారులు.రైతులు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన ఫలితం మాత్రం శూన్యంగా ఉందని, పాలకులు రైతులకు పట్టాలు ఇస్తామని హామీలు ఇవ్వడం తప్ప పనిలో మాత్రం ఫలితం లేకపోయిందన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు లేక మా గ్రామంలోని రైతులకు ,రైతు భరోసా ఇతర ప్రభుత్వ పథకాలు అందడం లేదని, తక్షణమే పాలకులు స్పందించి, రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వీడి మా గ్రామ రైతులకు ఎంజాయ్మెంట్ సర్వే ప్రకారం రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించాలని డిమాండ్ చేశారు.2025 ఫిబ్రవరి, మార్చి నెలలో ఎంజాయ్ మెంట్ సర్వే లిస్టును నేటి వరకు ప్రచురించలేదని, టి ఎం 33 కింద 145 దరఖాస్తులు సుమారు 400 ఎకరాలు 2022 నుండి దరఖాస్తులు రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో పెండింగ్ ఉన్న, ఎంజాయ్ మెంట్ సర్వేలో లేని రైతుల పేర్లు దాదాపు 80 ఎకరాలు భూమి రెవెన్యూ రికార్డులో నమోదు చేశారని,తొలగించాలని రెండు సంవత్సరాల నుండి అధికారులకు మొరపెట్టుకున్న పట్టించు కోవడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోకి వచ్చిన తర్వాత జీవో నెంబర్ 94 ఇచ్చిన సుమారు 90 ఎకరాలు రైతు పేరు తండ్రి పేరు అడవిగానే ఉందని జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంవీడి రైతులకు న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎడవెల్లి వెంకట్ రెడ్డి ,మిరియాల నరసింహరెడ్డి, మిరియాల యాకుబ్ రెడ్డి, మణికంఠ చుక్కారెడ్డి, సుంకిరెడ్డి వెంకట్ రెడ్డి, కొయ్యగూరి





రాంరెడ్డి,నెలకుర్తి వెంకట్ రెడ్డి, ధరావత్ గోలు, ధరావత్ రమేష్, హేమ్లా, అచ్చాలి, పద్మ ,సులోచన, కైక తదితరులు పాల్గొన్నారు.

## శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకల సందర్భంగా మొక్కలు నాటిన బిజెపి శ్రేణులు



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 6 /(అక్షరం న్యూస్ ):**

-కేసముద్రం మండల కేంద్రమైన జ్యోతిరావు పూలే సెంటర్ లో ఆదివారం నాడు జనసంఘ్ వ్యవస్థాపకులు డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జ్యోతిరావు పూలే సెంటర్, వెటర్నరీ హాస్పిటల్ లో భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ నేతృత్వంలో మొక్కలు నాటారు. పార్టీ శ్రేణులు డా. శ్యాం ప్రసాద్ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమ అనంతరం మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ సమైఖ్య భారత వని కోసం గాను ప్రాణాలర్పించిన త్యాగధనుడు డా.శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. పార్టీ శ్రేణులందరూ డా.శ్యాం ప్రసాద్ముఖర్జీ ఆశయ సాధన కోసం గాను అంకితభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జయంతి వేడుకల్లో బీజేపీ జిల్లా వోలం శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పొదిల నరసింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బోగోజు నాగేశ్వరచారి,గాంతి వెంకట్ రెడ్డి, దొమ్మాటి దేవేందర్, జాటోత్ నరేష్, బెజ్జం సురేష్, పల్స రవీందర్ గౌడ్,సింగంశెట్టి మధు,లక్కాకుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాపు జగ్జీవన్ రావ్..

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూలై 6 (అక్షరంన్యూస్)**

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషిచేసిన సంఘ సంస్కర్త ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు భారత మాజి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకొని ముందుగా వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు శ్రేణులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి భారతదేశ చరిత్రలో ఒక మనోహరమైన వ్యక్తి అని ఏప్రిల్ 5, 1908న బీహార్‌లోని చాంద్వాలో జన్మించిన ఆయన, ఒక యజమానిలా సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం పోరాడిన వ్యక్తి అని అన్నారు.బాబూ జగ్జీవన్ రామ్ మీ సాధారణ రాజకీయ నాయకుడు కాదు – ఆయన అణగారిన మరియు అణగారిన వర్గాల హక్కుల కోసం నిలబడిన సూపర్ హీరో. ఆయన పార్లమెంటు సభ్యుడు మరియు భారత ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రిగా



కూడా పనిచేశారు, కానీ ఆయన నిజమైన సూపర్ పవర్ సామాజిక న్యాయం మరియు సమానత్వం పట్ల ఆయన అచంచలమైన నిబద్ధత కలిగి ఉన్న నాయకుడు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ గౌస్ సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్,దుద్దుకూరి వేంకటేశ్వరరావు,రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు యడ్లపల్లి సంతోష్,జెర్రిపోతుల అంజనీ కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేంద్ర, కొట్టేముక్కల నాగేశ్వరరావు, నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నగర ఐ యన్ టి యు సి అధ్యక్షులు నరాల నరేష్,జిల్లా ఓబీసీ సెల్ నాయకులు బోయిన వేణు, జాకీర్ హుస్సేన్, రమణ,భూక్యా సురేష్ నాయక్, వీరయ్య గౌడ్, కె నారాయణ, శ్రీనివాస్, రమణ, ఫరీద్ ఖాద్రి, యూసఫ్,బిక్కసాని స్వరూప, చల్లా ప్రతిభారెడ్డి, గుంటి భవాని, రమాదేవి, నీలవేణి, సుకన్య, అన్నపూర్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.



# జంటగా గృహ రుణం తీసుకుంటున్నారా!

మన దేశంలోనూ ఉమ్మడి గృహ రుణాలు పెరిగి పోతున్నాయి. కొత్త ఇల్లు కొనుక్కునేందుకు లేదా కట్టుకునేందుకు యువ దంపతులు, ముఖ్యంగా వేరు కాపురాలు పెట్టుకునే జంటలు ఈ తరహా గృహ రుణాలకు మొగ్గు...అయితే ఈ జాగ్రత్తలు తప్పనిసరి.. మన దేశంలోనూ ఉమ్మడి గృహ రుణాలు పెరిగి పోతున్నాయి. కొత్త ఇల్లు కొనుక్కునేందుకు లేదా కట్టుకునేందుకు యువ దంపతులు, ముఖ్యంగా వేరు కాపురాలు పెట్టుకునే జంటలు ఈ తరహా గృహ రుణాలకు మొగ్గు చూపుతున్నారు. అంతేకాదు ఇలాంటి రుణాలతో కుటుంబంపై కొంత భారం తగ్గుతుందని కొందరు.. బాధ్యతాయుతంగా వ్యవహరించ వచ్చని కొందరు భావిస్తుంటారు. అయితే ఈ రుణాల చెల్లింపు బాధ్యత ఒకరికి బదులు ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది తీసుకుంటారు. ఈ ఉమ్మడి గృహ రుణాల్లో అనేక సానుకూలతలతో పాటు ప్రతికూలతలూ ఉన్నాయి. అవేమిటంటే..అనుకూలతలు..

అధిక రుణ అర్హత: ఇద్దరి ఆదాయాలు కలపడంతో అధిక రుణ అర్హత ఏర్పడుడుతుంది. దాంతో ఖరీదైన ఇల్లు లేదా ఫ్లాట్ కొనుక్కోవడం తేలిక అవుతుంది.చెల్లింపు బాధ్యత: ఉమ్మడి గృహ రుణాల చెల్లింపు బాధ్యత ఒకరి కంటే ఎక్కువ మందిపై ఉంటుంది. దీంతో సమయానికి రుణ కిస్తీలు చెల్లించడాన్ని సహ దరఖాస్తుదారులు అందరూ బాధ్యతగా స్వీకరిస్తారు.అధిక అవకాశాలు: ఇద్దరు ముగ్గురి ఆదాయాలు స్పష్టంగా కనిపించడంతో బ్యాంకులు, గృహ ఫైనాన్స్ కంపెనీలు ఉమ్మడి గృహ రుణాల దరఖాస్తులను ఆమోదించే అవకాశాలు ఎక్కువ.పన్ను ప్రయోజనాలు.. ఉమ్మడిగా గృహ రుణం తీసునే అందరికీ సెక్షన్ 80సీ కింద, 24 (బీ) కింద పన్ను పయోజనాలు లభిస్తాయి.మహిళలకు తక్కువ వడ్డీ రేటు: ఫస్ట్ కో అప్లికెంట్ లేదా ప్రధాన అప్లికెంట్ మహిళలు అయి ఉంటే వడ్డీ రేటు కూడా కొద్దిగా తక్కువగా ఉంటుంది.ప్రతికూలతలు..చెల్లింపు సమస్యలు: ఉమ్మడి గృహ రుణ ఈఎంఐల చెల్లింపు బాధ్యత అందరిపై సమానంగా ఉంటుంది. ఈ విషయంలో ఏ ఒక్కరు విఫలమైనా ఆ భారం మిగతా వారిపై పడుతుంది.క్రెడిట్ స్కోరుపై ప్రభావం: ఈఎంఐల చెల్లింపులో విఫలమైనా లేదా ఆలస్యమైనా అది ఉమ్మడిగా రుణం తీసుకున్న అందరి పరపతి స్కోరును దెబ్బతీస్తుంది. దాంతో భవిష్యత్‌లో ఏమైనా రుణాలు తీసుకోవాల్సి వస్తే, సమస్యలు వస్తాయి.రుణ సేకరణ సామర్థ్యం తగ్గిపోవడం: ఉమ్మడి గృహ రుణం చెల్లించడం సహ దరఖాస్తుదారులు అందరి బాధ్యత.ఈ బాధ్యత పూర్తయ్యే వరకు వీరికి ర వ్యక్తిగత రుణాలు పెద్దగా లభించవు.ఆర్థిక సవాళ్లు: ఇవి దీర్ఘకాలిక రుణాలు. వీటి చెల్లింపులు పూర్తయ్యే సరికి దాదాపు పాతిక, ముప్పై సంవత్సరాల సమయం పడుతుంది. ఈ లోపు ఉద్యోగాలు పోవడం, ఆర్థిక మాంద్యం, ఇతర సమస్యలు ఏర్పడితే చెల్లింపు సమస్యలు ఏర్పడి ఆర్థిక పరిస్థితులు తలకిందులయ్యే ప్రమాదం ఉంది.వివాదాలు న్యాయ సమస్యలు: ఈ రుణాల చెల్లింపునకు సంబంధించి సహ అప్లికెంట్స్ మధ్య చక్కటి సఖ్యత, సమన్వయం ఉండాలి. లేకపోతే వివాదాలు, కోర్టు కేసులు, అపోహలు తలెత్తి మానవ సంబంధాలు దెబ్బతినే ప్రమాదం ఉంది.

# బిజినెస్

## కదంతొక్కిన సూచీలు

**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లు కదంతొక్కాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలను 90 రోజులపాటు వాయిదా వేస్తూ తీసుకున్న నిర్ణయం మదుపరుల్లో ఉత్సాహాన్ని నింపింది. అమెరికా-చైనా దేశాల మధ్య వాణిజ్య యుద్ధం మరింత ముదిరినప్పటికీ పెట్టుబడిదారులు ఈ విషయాలను పట్టించుకోలేదు. కేవలం కొనుగోళ్లకు మొగ్గుచూపడంతో ఇరు సూచీలు రెండు శాతం వరకు లాభపడ్డాయి. ఇంట్రాడేలో 1,600 పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ వారాంతం ట్రేడింగ్ ముగిసేసరికి 1,310.11 పాయిం ట్లు లేదా 1.77 శాతం అందుకొని 75,157.26 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ 429.40 పాయింట్లు లేదా 1.92 శాతం ఎగబాకి 22,828.55కి చేరుకున్నది.రూ.7.85 లక్షల కోట్లు పెరిగిన సంపద.. స్టాక్ మార్కెట్లు రివ్వున ఎగరడంతో మదుపరుల ఎగిరి గంతేశారు. వీరి సంపద రూ.7.85 లక్షల కోట్లు అధికమైంది. దీంతో బీఎస్ఈలో లిట్కస్టైన కంపెనీల మార్కెట్ విలువ రూ.7,85,135.29 కోట్లు ఎగబాకి రూ.4,01,67,468.51 కోట్ల(4.66 ట్రిలియన్ డాలర్లు)కు చేరుకున్నది. సూచీల్లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అత్యధికంగా 2.33 శాతం లాభపడి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, కొటక్ మహీంద్రా బ్యాంక్, ఎన్‌టీపీసీ, అదానీ పోర్ట్స్ షేర్లు లాభాల్లో ముగిశాయి.



# బంగారమా మజాకా!

దేశంలో పసిడి ధరలు పైపైకి చేరుతున్న వేళ, ఈరోజు కాస్త ఉపశమనం లభించింది. ఈ క్రమంలో ఆదివారం బంగారం, వెండి ధరలు స్థిరంగా ఉన్నాయి. అయితే గత వారం రోజుల్లో ఈ రేట్లు ఎలా పెరిగాయి, ఎంత పెరిగాయనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.

గత కొన్ని రోజులుగా పైపైకి చేరిన బంగారం, వెండి ధరలకు కాస్తా బ్రేక్ పడింది. అంటే దేశవ్యాప్తంగా ఈరోజు (ఏప్రిల్ 13న) బంగారం, వెండి ధరలు స్థిరంగా ఉన్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం హైదరాబాద్, విజయవాడలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.95,670గా ఉంది. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.87,700గా ఉంది. మరోవైపు దేశరాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.95,820గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.87,850 స్థాయికి చేరుకుంది. ఈ క్రమంలో పసిడి ధర గత వారం రోజుల్లో రూ.5010 పెరగడం విశేషం.

వెండి ధరలు కూడా..ఇదే గోల్డ్ రేట్లు ఏప్రిల్ 6న 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ.90,660గా ఉండగా, ప్రస్తుతం ఏప్రిల్ 13న రూ.95,670 కలదు. అంటే వారం రోజుల్లో 5 వేల రూపాయలకుపైగా పుంజుకుంది. మరోవైపు ఇదే సమయంలో ఏప్రిల్ 6న వెండి ధరలు హైదరాబాద్, విజయవాడలో రూ. 1,03,000 ఉండగా, ప్రస్తుతం రూ.1,10,000కి చేరుకున్నాయి. అంటే సిల్వర్ కూడా బంగారం కంటే ఎక్కువగా 7 వేల రూపాయలు వృద్ధి చెందింది. ఈ నేపథ్యంలో వీటిపై పెట్టుబడులు చేసిన ఇన్వెస్టర్లు ఈ వారంలో మంచి లాభాలను దక్కించుకున్నారు.

ఎందుకు పెరుగుతున్నాయ్.. అంతర్జాతీయ మార్కెట్?లో నెలకొన్న అనిశ్చితి, డాలర్‌తో రూపాయి మారకం విలువ, గణనీయమైన డిమాండ్, మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు వంటి అనేక అంశాలు కలిసొచ్చి బంగారం ధరలను మరింత పెంచుతున్నాయి. వారంలోనే ఈ ధరలు ఏకంగా రూ. 5,010 పెరగడం అంటే నిజంగా పెద్ద విషయమని చెప్పవచ్చు ప్రస్తుతం భారత్‌లో పెళ్లిళ్ల సీజన్ మొదలవుతోంది. ఈ టైంలో బంగారం ధరలు పెరగడం సామాన్య ప్రజలకు షాకింగ్ న్యూస్ అని చెప్పవచ్చు. డిమాండ్ పెరగడంతో వీటి ధరలూ ఇకా పెరుగుతున్నాయి. వీటి ధరలు ఇంకా పైకి వెళ్లే అవకాశముందని నిపుణులు చెబుతున్నారు.

# ఆరోగ్యం- మహాభాగ్యం



## కీర.. సమ్మర్ కూలర్

మనలో కీర దోసకాయ అంటే తెలియని వారుండరు. అయితే.. దానివల్ల ఒరగూరే ఆరోగ్య ప్రయోజనాల గురించి చాలా మందికి తెలియదనే చెప్పాలి. ప్రస్తుత వేసవి సీజన్ వచ్చేసింది. ఈ వేసవిలో కీరదోసకాయ తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం..కీర.. సమ్మర్ కూలర్.. ఎర్రటి ఎండల్లో సహజంగానే దాహార్తిని తీర్చేవాటి వైపు మనసు లాగుతుంది. చల్లదనాన్నిచ్చే పండ్లు, పానీయాలు, ఆహారపదార్థాలు తీసుకోవాలనిపిస్తుంది. వాటన్నింటిలో అతి చవకైనది, అందరికీ అందుబాటులో ఉండేది కీరదోస. వేసవి తాపాన్ని తట్టుకునేందుకు కీరను పచ్చిగా లేదా సలాడ్ల రూపంలో తీసుకునేందుకు ఇష్టపడతారు. ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకంగా లభించే ఈ కీర... ఎక్కడైనా సరే, ఒక్కమాటలో చెప్పాలంటే... సమ్మర్ కూలర్...

మండే ఎండల్లో కీరదోస చూడగానే మనసును చల్లదనం చుట్టేస్తుంది. వేసవి తాపం తీరినట్టుగా అనిపిస్తుంది. పచ్చిగానే కాకుండా, కీరను సలాడ్‌గా లేదంటే చట్నీ చేసుకుని తినొచ్చు. ఎలా తిన్నా శరీరానికి కావాల్సిన నీరు, పోషకాలు పుష్కలంగా అందుతాయి. ప్రపంచవ్యాప్తంగా 9 కోట్ల 47 లక్షల టన్నుల కీర పండుతోందని లెక్కలు చెబుతున్నాయి. అత్యధికంగా పండిస్తున్న దేశాలలో చైనా మొదటి స్థానంలో ఉంది. 81.6 శాతం కీరదోస పంట ఒక్క చైనాలోనే సాగవుతోంది. ఆ తరువాతి స్థానాల్లో టర్కీ, రష్యా ఉన్నాయి. కీరదోసను మూడు వేల ఏళ్ల క్రితమే మనదగ్గర పండించారని చెబుతారు. భారత ఉపఖండంలో అతి పురాతన పంటగా దీనికి గుర్తింపు ఉంది. అయితే కొంతమంది పరిశోధకులు మాత్రం ఆఫ్రికా, ఈజిప్ట నుంచి ఇతర దేశాలకు విస్తరించిందని చెబుతారు.

ఎన్నో రకాలు... మామిడి, పుచ్చకాయల్లో అనేక రకాలున్నట్టే కీరదోస కాయల్లో కూడా అనేక రకాలున్నాయి. ఒక్కో దేశంలో ఒక్కో సైజులో లభిస్తాయి. కొన్ని చోట్ల పొడవుగా పొట్లకాయలా కనిపిస్తే, మరి కొన్నిచోట్ల చిన్నగా, దొండకాయల్లాగా ఉంటాయి. వాటిలో కొన్ని...విత్తనాల్లేని కీర: ఈ రకాన్ని 'ఇంగ్లీష్ కుకుంబర్' అని, 'సీడ్‌లెస్ కుకుంబర్' అని అంటారు. ఇందులో విచిత్రంగా విత్తనాలు ఉండవు. పొడవుగా, సన్నగా ఉంటాయి. మిగతావాటితో పోల్చితే కాస్త తియ్యగా ఉంటాయి. వీటిని పొట్టు తీయకుండానే తినొచ్చు. సలాడ్స్, శాండ్‌విచ్‌లోకి బాగుంటాయి. పర్షియన్ కీర: ఇవి చిన్నగా ఉంటాయి. ఐదారు అంగుళాల పొడవు పెరుగుతాయి. పొట్టు పలుచగా ఉంటుంది. సలాడ్స్‌లోకి, స్లైసెస్‌లాగా కట్ చేసుకుని తినడానికి బాగుంటుంది. వీటితో చట్నీ కూడా తయారుచేసుకోవచ్చు.

ఊరగాయ స్పెషల్: ఈ కీరను 'కిర్బీ కీరదోస' అని, 'పిక్లింగ్ కీర' అని పిలుస్తారు. ఇవి ఇంగ్లీష్ కుకుంబర్ కంటే చిన్నగా, కాస్త మందంగా ఉంటాయి. వీటిని ఊరగాయల తయారీకి ఎక్కువగా వాడతారు. లెమన్ కీర: పసుపు రంగులో ఉండే కీరదోస ఇది. కొద్దిగా నిమ్మరుచిని కలిగి ఉంటాయి. సలాడ్స్, సూప్స్‌లో వీటిని ఎక్కువగా వాడతారు. రిఫ్రెషింగ్ స్నాక్స్‌గానూ ఉపయోగిస్తారు.స్నేక్ కీర: ఈ రకాన్ని 'ఆర్మేనియన్ కుకుంబర్' అని, 'స్నేక్ కుకుంబర్', 'స్నేక్ మెలన్స్' అని... ఇలా రకరకాల పేర్లతో పిలుస్తుంటారు. మిగతా కీరదోసలతో పోలిస్తే ఇవి రూపంలో, రుచిలోనూ భిన్నంగా ఉంటాయి. పొడవుగా, లేత ఆకుపచ్చ రంగులో... తియ్యగా, రిఫ్రెషింగ్ రుచితో ఉంటాయి. సలాడ్స్‌లో ఎక్కువగా వాడతారు.జపనీస్ కీర: సన్నగా, ముదురు ఆకుపచ్చ రంగులో ఉంటాయి. కొద్దిగా స్వీట్ ఫ్లేవర్ ఉంటుంది. జపనీస్ వంటకాలలో, సలాడ్స్‌లో వాడతారు. రకరకాల డిషెస్‌లో గార్నిష్ కోసం ఉపయోగిస్తుంటారు.స్లైసెస్ కీర: ఈ కీరాను సలాడ్స్, బర్గర్స్, శాండ్‌విచ్‌లలో వాడతారు. తాజా రుచిని కలిగి, ముదురు ఆకుపచ్చ రంగులో ఉంటాయి. 7 నుంచి 8 అంగుళాల వరకు పొడవు పెరుగుతాయి.విదేశీ రకం: బీట్ ఆల్ఫా కుకుంబర్... మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి దిగుమతి అయిన కీర రకం ఇది. ప్రపంచవ్యాప్తంగా ఈ కీరదోసకి మంచి గిరాకీ ఉంది. మీడియం సైజులో ఉంటాయి. స్వీట్‌గా, క్రంచీగా ఉంటుంది. సలాడ్స్‌లో విరివిగా వాడతారు. స్నాక్స్‌గానూ తీసుకుంటారు. పచ్చడి తయారుచేసుకోవడానికి ఈ రకం బాగా నప్పుతుంది.

గెర్కిన్ కీరా: చిన్నగా, క్రంచీగా ఉంటాయి. ప్రత్యేకంగా ఊరగాయ తయారీ కోసమే వాడతారు. 3 అంగుళాల వరకు పొడవు పెరుగుతాయి. పుల్లగా ఉండే చట్నీ తయారుచేసుకోవడానికి ఇవి బాగా పనికొస్తాయి.

## మధుమేహం ఉన్నవారు చెరుకురసం తాగొచ్చా..



షుగర్.. నియంత్రణలో లేకపోతే... మనిషిని దెబ్బతీసే వ్యాధుల్లో ఇదీ ఒకటి. అయితే.. ఈ మధుమేహం ఉన్నవారు చెరుకురసం తాగొచ్చా.. లేదా అన్నదానిపై వైద్య నిపుణులు స్పష్టత ఇస్తునంనారు. అదేంటో ఇప్పుడు తెలుసుకుందాం పదండి మరీ..మధుమేహం ఉన్నవారు చెరుకురసం తాగొచ్చా..చెరుకు రసం వల్ల ఎలాంటి ఆరోగ్యప్రయోజనాలు కలుగుతాయి? మధుమేహం ఉన్న వారు కూడా తీసుకోవచ్చా?సాధారణంగా ఎండాకాలంలో ఉపశమనం కోసం చెరుకు రసం తాగుతుంటాం. తాజా చెరుకు రసంలో కనీసం పదిహేను శాతం చక్కెర ఉంటుంది. చాలా తక్కువ మొత్తంలో పీచు పదార్థాలు ఉంటాయి. ఇందులో పాలిఫెనాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఉండడం వల్ల చెరుకు రసం ఆరోగ్యానికి మేలు చేస్తుందని వింటుంటాం. అయితే అధిక శారీరక శ్రమ చేసేవారు, క్రీడాకారులు, కాలేయానికి సంబంధించిన అనారోగ్య కారణాలతో కొవ్వు పదార్థాలు తినకూడని వారందరూ శక్తి కోసం రోజూ చెరుకురసం తీసుకోవచ్చు. ఇందులో పొటాషియం ఉంటుంది కాబట్టి రక్తపోటు ఉన్నవారు అపుడప్పుడు తాగవచ్చు. అయితే ఒక్క గ్లాసు చెరుకురసంలో నాలుగైదు స్పూన్లకు మించి చక్కెర ఉంటుంది. కాబట్టి ఈ ద్రావకాన్ని తరచుగా తీసుకోవడం వల్ల బరువు పెరిగే అవకాశం ఎక్కువ. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు చెరుకు రసం తీసుకుంటే బ్లడ్ షుగర్ పెరుగుతుంది.ఉప్మా సాధారణంగా తెల్ల గోధుమ రవ్వ లేదా ఎర్ర గోధుమ రవ్వతో తయారు చేస్తారు. తెల్ల రవ్వను గోధుమల పైపొట్టు, పోషకాలు ఉండే జెర్మ్ భాగాన్ని తొలగించిన తరువాత మిల్లు పట్టడం ద్వారా తయారు చేస్తారు. ఈ భాగాలు తొలగించడం వల్ల మైదా పిండిలా అనిపిస్తుంది. ఈ తెల్ల గోధుమ రవ్వలో కూడా పిండి పదార్థాలు, కొద్దిగా ప్రొటీన్ తప్ప పెద్దగా విటమిన్లు, ఖనిజాలు మొదలైన పోషకాలు ఉండవు. ఎర్ర గోధుమ రవ్వ తయారీలో గోధుమ గింజలను నూకగా చేస్తారు. పోషకాలు ఉండే జెర్మ్ భాగం కూడా అలాగే ఉంటుంది కాబట్టి ఈ రవ్వలో పిండి పదార్థాలతో పాటు పీచు పదార్థాలు, వివిధ బీ విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి.తెల్ల గోధుమ రవ్వకంటే ఎర్ర గోధుమరవ్వ గ్లైసీమిక్ ఇండెక్స్ తక్కువ. అందుకే రక్తంలో గ్లూకోజు నియంత్రణకు కూడా ఈ గోధుమరవ్వే మంచిది. ఎప్పుడైనా ఓసారి ప్రత్యేక సందర్భాల్లో తెల్ల గోధుమ రవ్వ వాడినా తరచూ ఉప్మా తయారీకి ఎర్ర గోధుమరవ్వే సరైన ఎంపిక. ఇంకా రవ్వతో పాటు ఎక్కువ మొత్తంలో కూరగాయలు ఉపయోగిస్తే పీచు పదార్థాలు, విటమిన్లు కూడా శరీరానికి అందుతాయి.

## భద్రాద్రి కలెక్టరేట్లో ప్రజావాణి కార్యక్రమం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 6 జూలై/ అక్షరం న్యూస్ : జూలై 07వ తేదీ సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## లక్ష్మీదేవిపల్లి మండలం సీతారాంపురం, చింతపెంటి గూడెంలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాలకు శంకుస్థాపన

**రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 6 జూలై /అక్షరం న్యూస్:లక్ష్మీదేవిపల్లి మండలం సీతారాంపురం, చింతపెంటి గూడెంలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో కొన్ని అమలు చేశాం,రాబోయే రోజుల్లో మిగిలిన పథకాలు అమలు చేస్తాం. గత పది సంవత్సరాలు పాలించిన నాయకులు 8 లక్షల 19 వేల కోట్ల అప్పులు చేశారు..రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు సన్న వడ్లకు 500 బోనస్, రేషన్ కార్డుకు సన్నబియ్యం లాంటి సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నాం..రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం.. కొద్దిరోజుల క్రితమే అర్హులైన రైతులందరీ ఖాతాల్లో ఎకరానికి రూ. 12వేల చొప్పున తొమ్మిది వేల కోట్ల రూపాయలు వేయడం జరిగింది. ప్రభుత్వంలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తాం

## హాదియా సమైర మొదటి జన్మదిన వేడుకలో పాల్గొన్న టిజీ ఐడిసీ చైర్మన్ ముస్వా విజయబాబు





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 6 (అక్షరంన్యూస్)

సత్తుపల్లిలి : కిష్టారం గ్రామానికి చెందిన మొండ్రు శ్రీదేవి,మధవరావు (లేటు) వారి మనమరాలు చి" హాదియా సమైర మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు .ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు

## నెహ్రు యువకేంద్రము ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి



చొప్పదండి /కరీంనగర్, జులై 06 (అక్షరం న్యూస్) ఆదివారం రోజు జులై 6 న నెహ్రూయువ కేంద్రము, నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో చొప్పదండి పట్టణంలోని శ్రీ చైతన్య కాలేజ్ లో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకల లో భాగంగా శ్రీ చైతన్య కళాశాల కరస్పాండెంట్ రత్నాకర్ మాట్లాడుతూ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గురించి మాట్లాడుతూ దేశ సమైక్యత కోసం ప్రాణాలర్పించిన మహా నేత అని, బ్రిటిష్ వారు భారత దేశాన్ని చీల్చి పాకిస్తాన్ ఏర్పాటు చేస్తే, పాకిస్తాన్ పుట్టక ముందే దాన్ని చీల్చిన ఘనత ఆయనదని, దేశలో జాతీయవాద రాజకీయానికి ఆ మహనీయుని అంకురార్పన ఇవాళ మహావృక్షంగా విస్తరించడం ఈనాడు మనం ప్రత్యక్షంగా చేస్తున్నాం అని అన్నారు.అనంతరం వారి చిత్ర పటానికి పూవుల మాల వేసి నివాళు అర్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు, ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ, అనిల్,చల్లా అనూష్ ,జాగిరి రాజేందర్ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దశల వారీగా అర్హులందరికీ ఇళ్లు









- **కొన్ని సమస్యలున్నాయి పరిష్కరించండి.**
- **ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 6 జూలై /అక్షరం న్యూస్ : ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగానే జరిగిందని, దశలవారీగా అర్హులైన ప్రతీఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేనిసాంబశివరావు అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల తొలివిడతలో భాగంగా లబ్ధిదారులకు హక్కుపత్రాలు, నిర్వాసితులకుపట్టాలు పంపిణీ కార్యక్రమం ఆదివారం కొత్తగూడెం క్లబ్లో మంత్రి చేతుల మీదుగా జరిగింది. ముందుగాఎంఎల్ఎ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సూచనల మేరకు లబ్దిదారుల ఎంపిక జరిగిందన్నారు. తాము

ఇళ్ళిపిస్తామంటూ ఎవరైన డబ్బులు డిమాండ్ చేస్తే ప్రజలు వెంటనే పోలీస్ కేసులు పెట్టాలని సూచించారు.పేదలకు న్యాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కొత్తగూడెం నియోజకవర్గాభివృద్ధికి మాటిచ్చారని, ఇక్కడే ముగ్గురు మంత్రులు ఉండటంతో అనుకున్నట్లుగా

అభివృద్ధి చేసుకునేందుకు వెసులుబాటు ఉంటుందన్నారు. కొత్తగూడెం కార్పోరేషన్ ఏర్పాటుతో అభివృద్ధి మరింత

వేగం పుంజుకోనుందని, ఉద్యోగులకు కూడా హెచ్ఆర్ఎస్ పెరుగుతుందని, అదే విధంగా టాక్సుపెరుగుతాయని ప్రజలు భయపడుతున్నారని, ఒక్క రూపాయి కూడా టాక్స్ పెరిగే ప్రసక్తే లేదన్నారు. ఎలాంటిఅవకతవకలకు తావులేకుండా ప్రజలకు మేలు చేసేందుకు కలిసిమెలిసి పనిచేద్దామని అనడంతో ఇప్పుడే కాదురాబోయే రోజుల్లో సైతం కలిసిమిలిసే ఉంటాం అని మంత్రి ప్రక్క నుండి అనడంతో సభా ప్రాంగణంలో నవ్వులుపూశాయి. కొత్తగూడెం నియోజకవర్గంలో కొన్ని సమస్యలున్నాయని, వాటిని మంత్రి పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో చొరవచూపాలని, బిపిఎల్ కోటా క్రింది సాధారణ ధరలకు వారికి స్థలాలు కేటాయిస్తే మేలన్నారు. ఒకే ఇంట్లో రెండుమూడు కుటుంబాలవారు ఉంటున్నారని, స్లాబ్ ఉన్న ఇళ్లకు మరో ఇంటిని ఇచ్చే అవకాశం లేదనే నిబంధన ఉందని, కానీ కొడుకులకు వివాహం అయితే ఈ నిబంధనల వల్ల ఇబ్బంది ఉందని, దీనిని పరిగణలోనికి తీసుకుని వివాహమైన కుమారులుంటే వారికి ఇందిరమ్మ ఇళ్లు

మంజూరీచేయాలన్నారు. ఇది సంగరేణి ఏరియా అని, సింగరేణి భూముల్లో చాలా కాలంగా పేదలు నివాసలుఏర్పాటు చేసుకుని ఉన్నారని, కొందరు స్థలాలు ఆపుకున్నారని, అలాంటి వారు ఇల్లు నిర్మించుకోవాలంటే

క్రమబద్ధీకరణ కావాలని అంటున్నారని, అలాంటివారు కూడా ఇందిరమ్మ ఇళ్లను కట్టుకునేందుకు చర్యలుతీసుకోవాలన్నారు. పాల్వంచంలో జీనెం 76 వలన ప్రతీ సారి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, ఇదిఇబ్బందిగా మారిందన్నారు. ఎన్నికల వచ్చినప్పుడు దానిని మ్యూట్ లో పెడుతున్నారని, ఎన్నికల తర్వాతఅన్మ్యూట్ చేస్తున్నారని చెప్పారు. దీనిపై ప్రత్యేక చర్యలు తీసుకుని సమస్యకు పరిష్కారం చూపాలని మంత్రిపొంగులేటిని కోరారు. దీంతో స్పందించిన మంత్రి సమస్యల పరిష్కరానికి కృషి చేయనున్నట్లు వేదికపై నుండే

హామీ ఇచ్చారు. సభా సమావేశం ప్రారంభానికి ముందు ఎంఎల్ఎ హాజరైన ప్రజల మధ్యలో కలియ తిరుగుతూ

అందరినీ అప్యాయంగా పలుకరించి కరచాలనం చేశారు. ముందుగా ఎంపి రామసహాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అర్హులందరికీ మేలు చేకూరుతుందని, ఎవ్వరూ ఎలాంటి నిరాశకు గురికావాల్సిన పనిలేదన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పథకాలన్నీ విడతల వారిగా అందుతాయని భరోసాకల్పించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, టిపిసిసి సభ్యులు నాగసీతారాములు, కోనేరు చిన్న, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, లక్ష్మీ దేవిపల్లి మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ హనుమంతరావు, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9న సమ్మెతో కార్మికుల సత్తా చాటాలి

- **నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసే వరకు, కార్మికులు కర్షకులు ఐక్యంగా ఉద్యమించాలి.**
- **సిఐటియు జాతీయ కోశాధికారి ఎం సాయిబాబు , అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్ పిలుపు**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /6 జూలై/ అక్షరం న్యూస్: కేంద్ర ప్రభుత్వం అమలు చేయడానికి సిద్ధమైన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని, ఇరవై తొమ్మిది కార్మిక చట్టాల అమలుకు సమరశీల పోరాటాలు తప్పవని,దానిలో భాగంగానే జులై 9 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె కి కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయనీ అన్నారు. ఈ పిలుపులో భాగంగా కార్మికులు, కర్షకులు అన్ని వర్గాల ప్రజలు సమ్మెకు సిద్ధం అవ్వాలి అని అన్నారు. ఈ పిలుపుని జిల్లా లో అత్యంత జయప్రదంగా నిర్వహించాలని ఎం సాయిబాబు, బి వెంకట్ అన్నారు. నేడు ఆదివారం అధ్యయనం లో భాగంగా జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం స్టడీ సర్కిల్ లో వారు మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలోనే కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కరానికి,కార్మిక భద్రథ కి,సంక్షేమానికి అనేక పోరాటాలు చేసి కార్మిక చట్టాలను సాధించుకున్నారని అన్నారు.కార్మిక చట్టాలని కరోనా కాలంలో మోడీ ప్రభుత్వం ముజువాణి ఓటుతో పార్లమెంట్ లో మార్పులు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చారని అన్నారు.కార్పొరేట్ యాజమాన్యాలను సంతృప్తి పరచడానికి,వారి ఆదాయాలను మరింత రెట్టింపు ఛేయడానికి,కార్మిక వర్గం ముల్లులు పీల్చి పిప్పి చేయడానికి నాలుగు లేబర్ కోడ్ లను మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు.ఇప్పటికే దేశం లోని బిజెపి పాలిత రాష్ట్రాలలో నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తున్నారని,బిజెపి మిత్రుడుగా ఉన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏడాది పాలను పూర్తైనా సందర్భం లో కార్మికులకు ఎనిమిది గంటల పని స్థానంలో పది గంటల పని దినాన్ని అమలు చేస్తున్నారన్నారు.కాంగ్రెసు పాలిత కర్ణాటక,రాజస్థాన్ లలో నాలుగు లేబర్ కోడ్ ల అమలుకు రంగం సిద్దమ్ చేశారన్నారు.ఏ ప్రభుత్వం అధికారం లో ఉన్నా,కార్మిక వర్గాన్ని తీవ్ర ఇబ్బదులకు గురి చేయడం తప్ప మరొకటి లేదన్నారు.కార్మిక చట్టాల పరిరక్షణ కొరకు జులై 9 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ని జిల్లా అన్ని రంగాల్లో అత్యంత జయప్రదంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ స్టడీ సర్కిల్ లో సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు , సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల నాయకులు అన్నవరపు కనకయ్య ఏజే రమేష్ అన్నవరపు సత్యనారాయణ రేపాకుల శ్రీనివాస్, కే బ్రహ్మాచారి లిక్కి బాలరాజు, కొండపల్లి శ్రీధర్, పద్మ ,భూక్య రమేష్ తులసీరామ్ , యాసా నరేష్ ,కే సత్య ,సంతకూరి లక్ష్మి, నందిపాటి రమేష్, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మొదటి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 4.50లక్షల ఇల్లు ఇస్తున్నాం





- తొలిఏకాదశి రోజున ఆడబిడ్డలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.
- ఇందిరమ్మ ఇండ్లు ఈ విడతలో రాలేదు అని ఏ ఆడబిడ్డ నిరుత్సాహ పడొద్దు రాబోయే విడతల్లో మిగిలిన వారందరికీ ఇస్తాం.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 6 జూలై/ అక్షరం న్యూస్ కొత్తగూడెం క్లబ్ లో లక్షీదేవిపల్లి, సుజాత నగర్, పాల్వంచ, చుంచుపల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మరియు ఎస్ ఆర్ టి , మాయాబజార్ నిర్వాసితులకు ఇండ్ల స్థలాల పట్టాలను అందించిన తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్.

గత ప్రభుత్వం మాదిరిగా ఊహాజనికమైన మాటలు ఈ ప్రభుత్వం చెప్పదు.ప్రజల దీవెనలతో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర పూర్తి చేసుకుంది. మొదటి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 4.50లక్షల ఇల్లు ఇస్తున్నాం

ఇందులో రెండున్నర లక్షల ఇండ్ల నిర్మాణం వడివడిగా జరుగుతుంది. భవిష్యత్తులో గుడి లేని గ్రామం ఉంటుందేమో కానీ ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామం ఉండదుప్రతీ సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు వారి వారి అకౌంట్లలో డబ్బులు జమ అవుతాయి. ఎవరికి ఒక రూపాయి ఏ రూపంలోనూ ఆడబిడ్డలు ఇవ్వాల్సిన అవసరం లేదు. మొత్తం రూ. ఐదు లక్షలు వారి వారి ఖాతాల్లోని జమ చేయడం జరుగుతుంది

మహిళలకు ఉచిత బస్సు, రూ. 500 కే వంట గ్యాస్, రేషన్ షాపుల ద్వారా ఉచితంగా సన్న బియ్యం, రేషన్ కార్డుల పంపిణీ, రూ. 10లక్షలకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పెంపు, అన్న మాట విధంగా రైతును రాజును చేయాలనే లక్ష్యంతో పది నెలల్లో రూ. 21వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశాం

నాలుగు రోజుల క్రితం రైతు భరోసా పేరుతో టింగ్ టింగ్ అంటూ తొమ్మిది వేల కోట్ల రూపాయలు అర్హులైన ప్రతీ రైతు సోదరుడి ఖాతాలో వేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రజల, రైతుల సౌకర్యాలను ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి తాకట్టు పెట్టింది.ఆనాటి ప్రభుత్వం వారి సౌలభ్యం, వారి ప్రయోజనాల కోసం పథకాలు ప్రవేశ పెట్టుకుంది. ఇందిరమ్మ ప్రభుత్వం మాత్రం ప్రజా శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వస్తుంది.





## గ్రామ వీధుల్లో ఏడవ రోజు స్వామివారి పల్లకి ఊరేగింపు..





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 6/ వైరా (అక్షరంన్యూస్) ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డు నందు ఆదివారం సాయి మందిరం సాయి నగర్ వద్ద గ్రూపు వారిని సందర్భంగా

ఏడవ రోజు స్వామివారి పల్లకి ఊరేగించడం గ్రామ వీధుల్లోని జరిగినది ఈరోజు తొలి ఏకాదశి సందర్భంగా సాయి మందిరం నందు స్వామివారికి అభిషేకాలు తులసి దళాలు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది గురుపౌర్ణి సందర్భంగా 10 .7 .25 . సాయిబాబా మందిరం నందు మహానదానం కలదు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొవాలని కమిటీ వారు కోరారు.

# పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం....









- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
- పారదర్శకంగా రాజకీయాలకతీతంగా అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు..
- చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు..
- మధిర ట్యాంక్ బండ్ సరస్సు వద్దచేపట్టిన పర్యాటక సౌకర్యాల కల్పన పనులకు శంకుస్థాపన..
- మధిర మండలంలో పర్యటించి మధిర ట్యాంక్ బండ్ వద్ద పర్యాటక సౌకర్యాల కల్పన పనులకు శంకుస్థాపన
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసిన డిప్యూటీ సిఎం
- పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 6 ( అక్షరంన్యూస్)

పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని, ప్రతి పేదవాడి సొంతింటి కలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదివారం మధిర మండల కేంద్రంలో పర్యటించి మధిర ట్యాంక్ బండ్ వద్ద సుమారు 6 కోట్ల 45 లక్షలతో చేపట్టిన పర్యాటక సౌకర్యాల కల్పన పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పి.వి.ఆర్. ఫంక్షన్ హాల్ లో



వ ు ది. ం˘ ,
ఎర్రుపాలెం,బోనకల్ మండలాలకు చెందిన ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూలి పేద ప్రజల సొంతింటి కల సాకారం కావాలంటే ఇందిరమ్మ ప్రభుత్వం రావాలని నమ్మి మనకు అవకాశం అందించారని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఒక్కో పేదవాడి ఇంటి కోసం ప్రభుత్వం 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తుందని అన్నారు.ప్రభుత్వం తొలి విడతలో 22 వేల 500 కోట్లు ఖర్చు చేస్తూ చేసి నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని, పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా అర్హులను ఎంపిక చేస్తున్నామని అన్నారు. గతంలో చేసిన పాదయాత్రలో ప్రజల బాధను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారమే లక్ష్యంగా ప్రస్తుత ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో సొంత ఇంట్లో ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని అన్నారు. పేదల సొంతింటి కలను ఇందిరమ్మ ఇండ్ల పథకం నెరవేరుస్తుందని అన్నారు. 93 లక్షల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, వృద్ధులు, దివ్యాంగులకు ఫించన్, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం, నిరుపేదల పిల్లలు నాణ్యమైన విద్య చదువుకునేందుకు యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణం, గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీల పెంపు, 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, రాజీవ్ యువ వికాసం క్రింద 8 వేల కోట్ల రూపాయలతో స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల పరిమితితో ఆరోగ్యశ్రీ పథకం అమలు చేస్తున్నామని అన్నారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరి గురించి ఆలోచిస్తూ సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రైతులు పండించిన సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు.

2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని, రైతుకు పెట్టుబడి సహాయం క్రింద ఎకరానికి 12 వేల రూపాయల రైతు భరోసా అమలు చేస్తున్నామని మొదటి విడత తొమ్మిది రోజులలో 9 వేల కోట్లు చెల్లించామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వడ్డి లేని రుణాలను అందిస్తున్నామని అన్నారు.

గత ప్రభుత్వం విధ్వంసం చేసిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ఒక్కో కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. మధిర ప్రాంత ప్రజలకు గౌరవాన్ని తీసుకుని వచ్చే విధంగా పనిచేస్తున్నామని, రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని అన్నారు.సొంతింటి నిర్మాణం చేసుకోవడం చాలా పవిత్రమైన కార్యక్రమమని, ప్రభుత్వం అందించే ఐదు లక్షల రూపాయల సహాయాన్ని సద్వినియోగం చేస్తూ మంచి ఇండ్లు నిర్మించుకోవాలని అన్నారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంట్, స్టీల్, ఇటుకలు వంటి సామాగ్రి ధరలు పెరగకుండా మండల స్థాయిలో అధికారులు నియంత్రించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను నాణ్యమైన సామాగ్రి వాడుతూ చేపట్టాలని, 10 కాలాల పాటు మనం నిర్మించిన ఇండ్లు మనకుఉపయోగపడాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేస్తే గృహ ప్రవేశానికి కూడా తాను హాజరవుతానని డిప్యూటీ సీఎం తెలిపారు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి మధిర, ఎర్రుపాలెం, బోనకల్ మండలాలకు చెందిన 1544 మంది నిరుపేదలకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను నేడు డిప్యూటీ సీఎం చేతుల మీదుగా అందించడం సంతోషంగా ఉందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని, ప్రభుత్వం నుంచి దశల వారీగా 5 లక్షల రూపాయలు ఖాతాల్లో జమ చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుకను ఉచితంగా సమీప రీచ్ ల వద్ద నుండి అందిస్తున్నామని తెలిపారు. నిరుపేదలైన అర్హులకు దశల వారీగా ఇండ్లు మంజూరు చేస్తున్నామని, ప్రస్తుతం ఎవరికైనా రాని పక్షంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రాబోయే రోజులలో మంజూరు అవుతాయని అన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూలి పేదలకు ఇండ్లు, రేషన్ కార్డ్ వంటి సంక్షేమ పథకాలు అందాలని ఇందిరమ్మ ప్రభుత్వం తెచ్చు కున్నామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ప్రాధాన్యత అందిస్తూ ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించామని అన్నారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని కూడా డిప్యూటీ సీఎం హయాంలో అమలు చేస్తున్నామని అన్నారు. విద్యార్థుల కోసం పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని, జాబ్ మేళా కార్యక్రమంలో స్థానిక యువతకు ఉపాధి లభించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు.

మధిర ట్యాంక్ బండ్ వద్ద పర్యాటక సౌకర్యాల కల్పనకు శంకుస్థాపన

అంతకుముందు మధిర ట్యాంక్ బండ్ వద్ద సుమారు 6 కోట్ల 45 లక్షలతో చేపట్టిన పర్యాటక సౌకర్యాల కల్పన పనులు మూడు కాటేజీ లు, బ్యాంకెట్ హాల్, రెస్టారెంట్, చిల్డ్రన్ ప్లే ఏరియా, పార్కింగ్ ఏరియా వంటి అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, టూరిజం ఎస్.ఈ. సరిత, జిల్లా టూరిజం అధికారి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, హౌసింగ్ పి.డి. శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారుల మంజూరు పత్రాలు, పట్టాల పంపిణీ

**కార్యక్రమంలో మంత్రి పొంగులేటి, టిజీ ఐడీసీ చైర్మెన్ మువ్వా, ఎమ్మెల్యే కూనంనేని..**





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 6( అక్షరంన్యూస్)

కొత్తగూడెం: నియోజకవర్గం లో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారుల మంజూరు పత్రాల మరియు పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గోని ఆనందం వ్యక్తం చేసి, కొత్తగూడెం వాసులకు తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర రెవున్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు , కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు . ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

# నూతన లేబర్ కోడ్ ను రద్దు చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల



చొప్పదండి/ కరీంనగర్, జులై 06 (అక్షరం న్యూస్)

చొప్పదండి మండల కేంద్రంలో పవర్లూమ్ కార్మికులు విస్తృత జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.లేబర్ కోడ్లు రద్దు చేయాలని కరపత్రం బుక్లెట్స్ విడుదల చేశారు. జులై 9తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎలిగేటి కృష్ణహరి అధ్యక్షతన జరిగింది సీఐటీయూ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మారంపల్లి నాగభూషణ%శీ% మాట్లాడుతూ శతాబ్ద కాలంగా కార్మికవర్గం అనేక త్యాగాలు,పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందని, ఈ చర్యలు భారత రాజ్యాంగం లో ఆర్టికల్ 19(1),ఆర్టికల్ 21,24,39(డి)కి విరుద్ధమైనదని, కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుందని.కార్మికుల సమష్టి బేరసారాల శక్తి నిర్వీర్యం చేయబడుతుందని,సమ్మె హక్కును సైతం లేకుండా చేసింది. ఉద్యోగ భద్రత, ఉపాధి భద్రత కోల్పోతారని,కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుంది. పవర్ వర్కర్స్ కు వస్తున థ్రిఫ్ట్ పథకం అమలు లేకుండా పోతుందని ,కార్మిక సంఘాలు భావించాయి.దేశంలోని పరిస్థితులన్నింటినీ సమీక్ష చేసిన కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు జులై లి9తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు అన్నారు..జిల్లాలోని పవర్లూమ్ వర్కర్స్ పెద్ద ఎత్తున సమ్మె లో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో దూస నరసింగం,వీరబత్తిని మురళి,ఎలిగేటి వెంకటేశం,అనుమల్ల శంకరయ్య,గోనే రాజేష్,మహేశుని బక్కయ్య,తదితరులు పాల్గొన్నారు

# హై లెవెల్ బ్రిడ్జి శంకుస్థాపన చేసిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి, ఎంపీ రామసహాయం, టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా, ఎమ్మెల్యే కూనంనేని





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 6 (అక్షరంన్యూస్)

కొత్తగూడెం: బంగారుచెలక గ్రామం నుంచీ చింతపెంటిగూడెం గ్రామం కు వెళ్ళే మార్గం కోసం హై లెవెల్ బ్రిడ్జి శంకుస్థాపన కార్యక్రమము లో పాల్గోని ఆనందం వ్యక్తం చేసిన రాష్ట్ర రెవున్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి , ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి , టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు , కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు . ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

# ఇందిర డెయిరీ యూనిట్ ఏర్పాటుకు పక్కా కార్యాచరణ అమలు...

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- లబ్దిదారులకు ప్రతి ఒక్కరికి రెండు గేదెలు కొనుగోలుకు కమిటీ ఏర్పాటు చేసుకోవాలి..
- ఇందిరా మహిళా డెయిరీ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా పూర్తిచేయాలి..
- ఇందిరా డెయిరీ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ తో కలిసి సమీక్ష చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 6( అక్షరంన్యూస్)

మధిర నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు గా చేపట్టిన ఇందిరా మహిళా డెయిరీకి సంబంధించి కార్యాచరణను వేగవంతం చేయాలని, అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

ఆదివారం మధిర క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి, డిఆర్డీవో, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ, సంక్షేమ శాఖ అధికారులతో ఇందిరా డెయిరీ ఏర్పాటు పై డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. ఇందిరా మహిళా డెయిరీకి క్షేత్రస్థాయిలో జరుగుతున్న పురోగతి పనుల వివరాలను డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లిడిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూలి.. ఇందిరా డెయిరీ పథకంలో నిర్దేశించిన లక్ష్యం మేరకు పశువుల యూనిట్ గ్రౌండింగ్ కు కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. ప్రతి లబ్ధిదారునికి రెండు గేదెలు అందజేయాలని, రెండు గెదెలతో పాటు నాలుగు పాడి పశువులకు సరిపడ షెడ్ నిర్మాణం చేపట్టాలని తెలిపారు. ఇందిరా డెయిరీ సభ్యులకు అసలు గేదెలు లేనివారికి ఈ పథకంలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. రానున్న 20రోజుల లోపు నియోజకవర్గ వ్యాప్తంగా పూర్తి స్థాయిలో ఇందిరా డెయిరీ పథకం ప్రారంభం కావాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. 15రోజుల లోపు పూర్తి స్థాయిలో లబ్దిదారులను ఎంపిక ప్రక్రియను చేయాలని అన్నారు. పనులు వేగవంతం చేస్తూ గేదెల కొనుగోలుకు పెద్ద సంఖ్యలో అధికారుల బృందాలు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ను ఆదేశించారు.

పాడి పశువుల కొనుగోలు బృందంలో తప్పనిసరిగా ఒక విజిలెన్స్ అధికారి ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గెదేలు కొనుగొలు కమిటీ పాదర్శకంగా పనిచేయాలని, ఏలాంటి అవకతవకలు జరిగిన ఉపేక్షించేది లేదని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ఉన్న గేదెలు, కొత్తగా రాబోతున్న గేదెలు వాటికి అవసరమైన పచ్చి గడ్డి, ఎండు గడ్డి వివరాలను ఆరా తీసారు. పెద్ద సంఖ్యలో గడ్డి అవసరం ఉన్న నేపథ్యంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా గడ్డి సరఫరాకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని తెలిపారు. యువతకు ఉపాధి తో పాటు పెద్ద సంఖ్యలో వస్తున్న గేదెలకు గడ్డిని సకాలంలో అందించేందుకు కార్యచరణ అమలు చేసుకోవాలని సూచించారు. పథకం పకడ్బందీగా చేపట్టి యుద్ధప్రాతిపదికన పనులు వేగవంతం చేస్తూ ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష లో డిఆర్డీవో సన్యాసయ్య, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పురేందర్, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, మధిర వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు విజయచంద్ర, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన...





- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
- నిరుపేదలకు 22 వేల 500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు..
- మహిళలకు 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ...
- 8 వేల కోట్ల రూపాయలతో యువ వికాసం పథకం అమలు..
- ముదిగొండ మండలంలో పర్యటించి రోడ్డు అభివృద్ధి, లైబ్రరీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి ముదిగొండ మండల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసిన డిప్యూటీ సిఎం..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 6 (అక్షరంన్యూస్)

నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదివారం ముదిగొండ మండలంలో పర్యటించారు. పెదమండవ గ్రామంలో 11 కోట్లతో చేపట్టిన పెదమండవ నుండి వల్లభి ఆర్ అండ్ బి రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. బాణాపురం గ్రామంలో 10 లక్షలతో నిర్మించనున్న లైబ్రరీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం వనంవారి కిష్టాపురం లోని ఎస్.వి. కన్వెన్షన్ హాల్ లో 541 మంది ముదిగొండ మండల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లిడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూలి ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఒక్కో నియోజకవర్గానికి 3 వేల 500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లను 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. గత పాలకులు 10 సంవత్సరాల పాటు పాలన చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి పేదలకు అందించడంలో వైఫల్యం చెందారని అన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఖమ్మం నుంచి ఆదిలాబాద్ కు పాదయాత్ర నిర్వహించిన సమయంలో పేదలకు ఇచ్చిన మాట నేడు నెరవేరుస్తున్నామని అన్నారు. నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. గౌరవప్రదంగా గడిపేందుకు సొంతింటి అవసరం చాలా ఉందని అన్నారు.తొలి ఏకాదశి వంటి పండుగ రోజు నాడు పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి రూపాయి ఆదా చేస్తూ పేదలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుదారు కుటుంబాలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, అనారోగ్యంతో బాధపడే పేదల కోసం ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు చేశామని అన్నారు.10 సంవత్సరాల పాటు గత ప్రభుత్వం వడ్డి లేని రుణాలు అందించలేదని, ప్రజా ప్రభుత్వం సంవత్సరానికి 20 వేల కోట్ల వరకు వడ్డి లేని రుణాలు అందిస్తున్నామని, 5 సంవత్సరాల పాటు మహిళలకు లక్ష కోట్ల రూపాయల వడ్డి లేని రుణాలు పంపిణీ చేయనున్నట్లు అన్నారు. మహిళలకు రాష్ట్రంలో ఎక్కడికి ప్రయాణం చేసినా ఉచితంగా వెళ్ళే విధంగా ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని తెలిపారు. పిల్లలకు ఆంగ్ల బోధన విధానంలో విద్య అందించేందుకు యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం జరుగుతున్నాయని అన్నారు. 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ గృహాలకు సరఫరా చేస్తున్నామని అన్నారు. 21 వేల కోట్ల రూపాయలతో రైతులకు 2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని అన్నారు. రైతుకు పెట్టుబడి సహాయం క్రింద ఎకరానికి 12 వేల రూపాయల రైతు భరోసా అమలు చేస్తున్నామని మొదటి విడత 9 రోజులలో 9 వేల కోట్లు చెల్లించామని, ఇప్పటివరకు మొత్తం 17 వేల 500 కోట్ల రూపాయలు అందించామని అన్నారు. భూమి లేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు.గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీల పెంపు, 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, రాజీవ్ యువ వికాసం క్రింద 8 వేల కోట్ల రూపాయలతో స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గిరిజనులకు ఇందిరా గిరి జల వికాసం పథకం క్రింద పోడు భూముల అభివృద్ధి, సోలార్ విద్యుత్ పానెల్స్ ఏర్పాటు చేశామని అన్నారు. రెప్ప పాటు కూడా కరెంటు పోకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. వ్యవసాయ పంపు సెట్లకు ఇప్పటి వరకు 17 వేల 500 కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం 6 వేల కోట్లు చెల్లించామని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కారణంగా పేదలకు మిగులుతున్న డబ్బులు జాగ్రత్తగా జమ చేసుకుంటే పేదరికం తగ్గిపోతుందని అన్నారు. పేదలు సొంత ఇంటి నిర్మాణం పూర్తి చేసుకునీ గృహ ప్రవేశానికి పిలిస్తే తప్పనిసరిగా వస్తామని అన్నారు.

లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను నాణ్యమైన సామాగ్రి వాడుతూ చేపట్టాలని, 10 కాలాల పాటు మనం నిర్మించిన ఇండ్లు మనకు ఉపయోగపడాలని, ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంట్, స్టీల్, ఇటుకలు వంటి సామాగ్రి ధరలు పెరుగకుండా మండల స్థాయిలో అధికారులు నియంత్రించాలని డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్.ఈ. యాకోబు, హౌసింగ్ పి.డి. శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి ఎన్. విజయలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గవర్నర్ , సిఎం ఆలోచనలకు అనుగుణంగా చెంచులకు 13 వేల ఇందిరమ్మ ఇండ్లు..

- గిరిజన నియోజకవర్గాలకు అదనంగా 9 వేల ఇందిరమ్మ ఇండ్లు..
- నేడు మున్ననూర్‌లో మంజూరు పత్రాలు అందజేయనున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 6 (అక్షరంన్యూస్)

హైదరాబాద్:- సమాజంలో అత్యంత వెనుకబడిన చెంచులు దశాబ్దాల పాటు సొంత ఇండ్లకు నోచుకోలేదని వారి సొంతింటి కలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం సాకారం చేస్తుందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.

రాష్ట్రంలోని ఉట్నూరు, భద్రాచలం, మున్ననూర్, ఏటూరు నాగారం నాలుగు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ( ఐటిడిఎ)ల పరిధిలోని 21 నియోజకవర్గాలలో సచ్యురేషన్ పద్దతిలో 13,266 చెంచు కుటుంబాలను ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

గిరిజన ప్రాంతాల్లో శాశ్వత గృహాలను నిర్మించాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

పలు సందర్భాలలో సూచించడం జరిగిందని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అనేక సందర్బాలలో గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి, ముఖ్యంగా వారి నివాస గృహాల



నిర్మాణంపై అనేక సూచనలు చేశారని గవర్నర్ , ముఖ్యమంత్రిసూచనలు సలహాల మేరకు గిరిజన ప్రాంతాల్లో చెంచులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో భాగంగా సోమవారం నాడు అచ్చంపేట నియోజకవర్గం మున్ననూర్‌లో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి చెంచులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను స్వయంగా తానే అందజేస్తున్నట్లు తెలిపారు. అడవులను నమ్ముకొని జీవించే గిరిజనులలో చెంచులు ఒక జాతి అని. వీరు అడవుల్లో వేటాడటం, అటవీ ఫలసాయం సేకరించి అమ్ముకొని జీవనం సాగిస్తున్నారని . చిన్నచిన్న గుడిసెలు తప్ప వీరికి పక్కా ఇల్లు ఎలా ఉంటుందో ఊహకు అందని విషయమని, అలా అని ఆ అడవి ప్రాంతాల్ని వదలి వారు బతక లేరు. అందుకే వీరు జీవించే ప్రదేశంలోనే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని. దశాబ్దాలుగా ఏ ప్రభుత్వం ఈ దిశగా ఆలోచన కూడా చేయలేదన్నారు. ఉట్నూరు ఐటిడిఎ పరిధిలో ( 10, 836ఇండ్లు) మంచిర్యాల 157, నిర్మల్ 153, ఆసిఫాబాద్ 3371, బోథ్ 163, ఖానాపూర్ 2257, సిర్పూర్ 227, అదిలాబాద్ 2848, బెల్లంపల్లి 223, భద్రాచలం ఐటిడిఎ పరిధిలో అశ్వరావుపేట 274, మున్ననూర్ చెంచు స్పెషల్ ప్రాజెక్ట్ లో ( 2156) అచ్చంపేట్ 785, మహబూబ్‌నగర్ 245, పరిగి 63, తాండూర్ 174, కొల్లాపూర్ 105, కల్వకుర్తి 120, వికారాబాద్ 63, దేవరకద్ర 64, నాగార్జునసాగర్ 17, మొత్తంగా 13,266 ఇండ్లను చెంచులకు మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. ఈ ఏడాది రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లును మంజూరు చేస్తున్నామని, అయితే ఐటిడిఎ పరిధిలోని గిరిజన నియోజకవర్గాలకు అదనంగా 500 నుంచి 700 ఇండ్ల చొప్పున 8750 ఇండ్లను మంజూరు చేసినట్లు వెల్లడించారు. గిరిజన ప్రాంతాలలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిర్మాణ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ఐటిడిఎ ప్రాజెక్టు ఆఫీసర్ ను నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు.

## సుమని పట్టుకొని ఏడ్చిన సమంత..

**15 ఏళ్లుగా పిలుపు లేదు అంటూ కామెంట్**



దక్షిణాదిలో తిరుగులేని స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన సమంత రూత్ ప్రభు గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సినిమాలతో పాటు వెబ్‌సిరీస్‌లతో నార్త్ ఇండియాలో కూడా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆమె, నిత్యం ఏదో ఒక అంశంతో హెడ్‌లైన్‌లలో నిలుస్తుంటారు. 2010లో ఏమాయ చేశావే సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకున్న సమంత, అదే సినిమాలో నటించిన నాగ చైతన్యతో కొన్నేళ్లు డేటింగ్‌లో ఉండి 2017లో పెళ్లి చేసుకున్నారు. కానీ ఈ దంపతులు కొద్దికాలానికే విడిపోయారు. వారి విడాకులు ఇండస్ట్రీని షాక్‌కి గురిచేశాయి.

ఆ సమయంలో డిప్రెషన్‌తో పోరాడిన సమంత, మయోసైటిస్ అనే అరుదైన వ్యాధి బారినపడి, కొన్ని రోజులపాటు సినిమాలకి కూడా విరామం తీసుకుంది. అయితే సమంత సమంత తాను కమిటైన శాకుంతలం, ఖుషి వంటి చిత్రాలను చికిత్స తీసుకుంటూనే పూర్తి చేసింది. ఈ సినిమాలు ఆశించిన విజయం సాధించకపోవడంతో, బాలీవుడ్ వెబ్‌సిరీస్‌లపై దృష్టి సారించారు. ది ఫ్యామిలీ మ్యాన్, సిటాడెల్ వంటి వెబ్‌సిరీస్‌ల ద్వారా హిందీ ప్రేక్షకుల మనసులు గెలుచుకున్న సమంత, ఈ ప్రాజెక్టుల సమయంలో దర్శకుడు రాజ్ నిడిమోరుతో సన్నిహితంగా మారిందన్న వార్తలు గుప్పుమన్నాయి. ఇటీవల ఈ ఇద్దరు జంటగా కనిపిస్తుండడం అందరిలో అనేక అనుమానాలు కలిగిస్తున్నాయి.

అయితే అమెరికాలో జరిగిన ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 24వ ద్వైవార్షిక మహాసభలకు సమంతను ప్రత్యేక అతిథిగా ఆహ్వానించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న సమంత.. తానా సభల్లో పాల్గొనడం నాకు 15 ఏళ్ల కల. మొదటి సినిమా నుంచి ఇప్పటి వరకు నన్ను మీలో ఒకరిగా చూస్తున్నారు. మీరు ఇచ్చిన ప్రేమ, గుర్తింపు, కుటుంబం కోసం ఎప్పటికీ కృతజ్ఞురాలిని అని ఎంతో భావోద్వేగంతో మాట్లాడిన సమంత స్టేజ్ మీద కన్నీళ్లు పెట్టుకున్నాడు. ఆ సమయంలో పక్కనే ఉన్న సుమ ఆమెని హత్తుకుని ఓదార్చారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది.

## మెగాఫోన్ పట్టిన 'కేరాఫ్ కంచరపాలెం' నిర్మాత..

**ఇంట్రెస్టింగ్‌గా 'కొత్తపల్లిలో ఒకప్పుడు' టీజర్**





'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య' లాంటి చిత్రాలతో సూపర్ హిట్‌లను అందుకున్న నిర్మాత ప్రవీణ పరుచూరి ఇప్పుడు మెగాఫోన్ పట్టి దర్శకురాలిగా మారింది. ఆమె దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం కొత్తపల్లిలో ఒకప్పుడు దగ్గుబాటి రానా ఈ సినిమాకు సమర్పకుడిగా వ్యవహారిస్తుండగా.. పరచూరి విజయ్ ప్రవీణ ఆర్ట్స్ బ్యానర్‌పై గోపాలకృష్ణ పరుచూరి %డ% ప్రవీణ పరుచూరి నిర్మిస్తున్నారు. రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ సినిమా జూలై 18న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుంది. ఈ సినిమాతో మనోజ్ చంద్ర, మోనిక టి, ఉషా బోనెలను వెండితెరకు పరిచయం చేస్తుండగా.. రవీంద్ర విజయ్, బెనర్జీ, బొంగు సత్తి, ఫణి, ప్రేంసాగర్ తదితరులు కీలక పాత్రలో నటిస్తున్నారు.

## వంద సెకన్లలో ఓవర్.. స్టోక్స్ వికెట్‌లో జడ్డూనే కీలకం..!

భారత సీనియర్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా మరోసారి తన సంచలన ప్రదర్శనతో వార్తల్లో నిలిచాడు. ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో సూపర్ హాఫ్ సెంచరీ బాదిన అతడు.. రెండో ఇన్నింగ్స్‌లో ఆతిథ్య జట్టును పరోక్షంగా దెబ్బతీశాడు. వంద సెకన్లలోనే ఓవర్ పూర్తి చేసి టీమిండియాకు బిగ్ వికెట్ వచ్చేలా చేశాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో కొరకుడుపడని కొయ్యలా మారిన బెన్ స్టోక్స్ వికెట్ సాధించడంలో కీలక పాత్ర పోషించాడు జడ్డూ.లంచ్‌కు ముందు ఆఖరి ఓవర్ అనగా.. జడేజా కేవలం 100 సెకన్లలోనే ఆరు బంతులేశాడు. దాంతో..గిల్ సేనకు మరో ఓవర్ వేసే అవకాశం లభించింది. అప్పుడు నితీశ్ కుమార్‌కు బంతి ఇచ్చిన గిల్ స్పిన్నర్‌కు మనసు మార్చుకొని.. సుందర్‌ను పిలిచాడు. రెండో బంతికే వికెట్ కీపర్ క్యాచ్ అప్పీల్ నుంచి బతికిపోయిన స్టోక్స్.. మూడో బంతికి అడ్డంగా వికెట్ల ముందు దొరికిపోయాడు.

## సాక్షి 'పసిడి' పంచ్..

**రజతంతో మెరిసిన మీనాక్షి, పూజ**



యూత్ వరల్డ్ ఛాంపియన్ సాక్షి విశ్వ వేదికపై మరోసారి తన పంచ్ పవర్ చూపించింది. అస్తానా వేదకగా జరుగుతున్న వరల్డ్ బాక్సింగ్ కప్‌లో స్వర్ణం కొల్లగొట్టింది. ఆదివారం ఏకపక్షంగా సాగిన ఫైనల్లో యొస్లినే పెరెజ్(అమెరికా) మట్టికరిపించిన 24 ఏళ్ల సాక్షి దేశానికి తొలి పసిడి అందించింది. అయితే.. మరో ముగ్గురు బాక్సర్లు మాత్రం నిరాశపరిచారు. మీనాక్షి(48 కిలోలు), పూజా రాణి(80 కిలోలు), జుగ్నూ(85 కిలోలు)లు రజతంతో సరిపెట్టుకున్నారు.బ్రెజిల్ వేదికగా జరిగిన మొదటి వరల్డ్ బాక్సింగ్ కప్ ఎడిషన్‌లో ఒకే ఒక పసిడి, రజతంతో తిరిగొచ్చింది భారత బృందం. కానీ, ఈసారి మాత్రం మన బాక్సర్లు అమితంగా రాణించి 11 పతకాలు ఖాయం చేశారు. 54 కిలోల విభాగంలో వరుసగా ప్రత్యర్థులను చిత్తు చేసిన సాక్షి పసిడి పోరులో యొస్లినే పెరెజ్‌పై అటాకింగ్ గేమ్‌తో విరుచుకుపడింది. పదునైన పంచ్‌లతో అమెరికా బాక్సర్‌ను ఓడించి పసిడి పతకంతో దేశం గర్వపడేలా చేసింది సాక్షి.

## ఒలింపిక్స్ ఆతిథ్యంపై అనిశ్చితి..

వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ హక్కులకు సిద్ధమవుతున్న భారత్ ..!

ఒలింపిక్స్ హక్కుల కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్న భారత్ మరో మెగా టోర్నీ నిర్వహణ దిశగా పావులు కదుపుతోంది. 2036 విశ్వక్రీడల హక్కుల కోసం ప్రయత్నిస్తూనే.. మరోవైపు ప్రతిష్టాత్మక వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ ఆతిథ్యానికి ఇండియా సిద్ధమవుతోంది.

ఒలింపిక్స్ హక్కుల కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్న భారత్ మరో మెగా టోర్నీ నిర్వహణ దిశగా పావులు కదుపుతోంది. 2036 విశ్వక్రీడల హక్కుల కోసం ప్రయత్నిస్తూనే.. మరోవైపు ప్రతిష్టాత్మక వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ (%ఔశీతీశ్రీస ూశ్రీవఅఎం జష్ట్రుఎజూఱశీఅంష్ట్రఱజూం%) ఆతిథ్యానికి ఇండియా సిద్ధమవుతోంది. రెండేళ్లకోసారి జరిగే ఈ మెగా క్రీడా పండుగకు హోస్ట్‌గా ఉండాలనే ఉద్దేశంతో 2029, 2031 ఎడిషన్లకు బిడ్డింగ్ వేయనుంది భారత్. వచ్చే ఏడాది సెప్టెంబర్‌లో లో ఆతిథ్యమిచ్చే దేశాల పేర్లను ప్రపంచ అథ్లెటిక్ సమాఖ్య ఖరారు చేయనుంది. ఈ నేపథ్యంలోనే భారత బృందం రెండింటో ఒక్కటోర్నీ రైట్స్ అయినా సాధించేందుకు శతవిధాలా ప్రయత్నిస్తోంది. ఈ విషయాన్ని ఆదివారం జాతీయ అథ్లెటిక్ సమాఖ్య అధికార ప్రతినిధి అడిల్లె సుమరివిల్లా (%ూసఱశ్రీశ్రీవ ూబఝతీఱఙశ్రీశ్రీa%) ధ్రువీకరించాడు. వరల్డ్ అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడిగా పనిచేసిన అడిల్లె బెంగళూరులో జూన్ 5 న జరిగిన నీరజ్ చోప్రా క్లాసిక్ తొలి సీజన్ ప్రారంభోత్సవానికి విచ్చేశాడు. ఈ సందర్బంగా ఆయన భారత్‌లో వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ నిర్వహణ సాధ్యాసాధ్యాలపై స్పందించాడు. 'వరల్డ్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్స్ పోటీలకు ఆతిథ్యం ఇవ్వాలనుకుంటున్నాం. అందుకే.. 2029, 2031 ఎడిషన్లకు బిడ్డింగ్ వేయాలనుకుంటున్నాం.

### అడిల్లె సుమరివిల్లా


అయితే.. తదుపరి హోస్ట్ ఎంపిక ప్రక్రియ మొదలవ్వడానికి ఇంకా సమయం ఉంది. కాబట్టి మేము పక్కాగా హోస్టింగ్ రైట్స్ కోసం ప్రయత్నిస్తాం. హక్కులు దక్కించుకున్న దేశాల పేర్లను 2026 సెప్టెంబర్‌లో డబ్ల్యూఎఫ్ వెల్లడిస్తుంది. సో.. మాకు ఈ రెండిటిలో ఏదో ఒక టోర్నీ ఆతిథ్యానికి ఆమోదం లభించినా సంతోషమే. మరో విషయం.. మేము ఇప్పటికే జూనియర్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్ 2028 రైట్స్ కోసం అవసరమైన అన్ని పత్రాలు సమర్పించాం' అని అడిల్లె వివరించాడు.

# వారణాసిలో హరిహర వీరమల్లు ఈవెంట్..

### గెస్ట్‌లు ఎవరంటే..!

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ప్రధాన పాత్రలో నటించిన చారిత్రక యాక్షన్ డ్రామా 'హరి హర వీర మల్లు'. ఈ నెల జులై 24న దేశవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న విషయం తెలిసిందే. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కి విశేషమైన స్పందన లభించగా, సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో పవన్ కల్యాణ్ యోధుడిగా కనిపించనున్నాడు.

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ప్రధాన పాత్రలో నటించిన చారిత్రక యాక్షన్ డ్రామా 'హరి హర వీర మల్లు'. ఈ చిత్రం జులై 24న దేశవ్యాప్తంగా భారీ ఎత్తున విడుదల కానున్న విషయం తెలిసిందే. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కి విశేషమైన స్పందన లభించగా, సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో పవన్ కల్యాణ్ యోధుడిగా కనిపించనున్నాడు. ఇక చిత్ర విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్రబృందం ప్రమోషన్లను వేగవంతం చేసింది. అయితే ఇప్పటివరకు పవన్ కల్యాణ్ ఎలాంటి ప్రమోషనల్ ఈవెంట్‌లో పాల్గొనలేదు. ఈ నేపథ్యంలో ప్రీ-రిలీజ్ ఈవెంట్లను భారీ స్థాయిలో నిర్వహించాలని మేకర్స్ సీరియస్‌గా ప్లాన్ చేస్తున్నారు.



జులై 17న ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జరగనున్న ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ హాజరుకానున్నట్టు సమాచారం. ఈ కార్యక్రమానికి యోగితో పాటు రాష్ట్ర మంత్రులు, భోజ్‌పురి సినీ ప్రముఖులు కూడా హాజరయ్యే అవకాశం ఉంది. ఈ కార్యక్రమం ద్వారా ఉత్తర భారతంలో సినిమాపై హైప్ క్రియేట్ చేయాలని యూనిట్ లక్ష్యంగా పెట్టుకుంది. దీని తర్వాత జూలై 19న తిరుపతిలో మరో భారీ ఈవెంట్ ప్లాన్ చేస్తున్నారు. ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేసే అవకాశం ఉంది. ఆయనతో పాటు మరికొంతమంది రాష్ట్ర మంత్రులు కూడా ఈ ప్రీ-రిలీజ్ ఫంక్షన్‌లో పాల్గొననున్నారని తెలుస్తోంది.

హరిహర వీరమల్లు చిత్రానికి జాగర్లమూడి క్రిష్ దర్శకత్వం వహించగా, కథ నిర్మాణంలో జ్యోతి కృష్ణ కూడా భాగంగా ఉన్నారు. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటించగా, ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందించారు. దయాకర్ రావు మరియు ఏఎం రత్నం నిర్మించిన ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. పవన్ కల్యాణ్ కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న 'హరి హర వీర మల్లు' చిత్రం సాంఘిక సందేశంతో పాటు చారిత్రక నేపథ్యాన్ని మిళితం చేస్తూ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609